కోటగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో..
వీక్షించండి చానల్
NS99 CHANNEL
దగా స్థానంలో నిగా వేసే చానల్

దగా స్థానంలో నిఘా వేసే జాతీయ దిన పత్రిక

నీలగిరి శంఖారావం

సమగ్ర సమాచార దర్శిని

తెలుగు జాతీయ దినపత్రిక

నల్లగొండ | సంపుటి :05 | సంచిక :190 | ఎడిటర్ : కోటగిరి చంద్రశేఖర్ | గురువారం 19-11-2026 | పేజీలు : 4 | వెల : రూ. 3/-

నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాల్ : నిరుపేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తుర్కయంజాల్, ఆదిభట్ల, తొర్రూరు, కొంగరకలాన్ డివిజన్లకు చెందిన 1,037 మంది లబ్ధిదారులకు నూతనంగా చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా బుధవారం తొర్రూరు డివిజన్ పరిధిలోని జేఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలోనే చేసి చూపిస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు పింఛన్లు, ఇందిరమ్మ జీవిత బీమా వంటి పథకాలను అమలు చేస్తూ నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారుల ఖాతాల్లో గురువారం నుంచి పింఛన్ నగదు జమ అవుతుందని వెల్లడించారు. సోషల్ మీడియా వేదికగా కొందరు ప్రభుత్వం పై అవాస్తవ ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మవద్దని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు నిలువుదోపిడీకి గురయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ, టీపీసీసీ కార్యదర్శి శివకుమార్, ఇబ్రహీంపట్నం ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కోశిక ఐలయ్య, ఓర్సు శ్రీనివాస్, ఆదిభట్ల సర్కిల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ భాస్కరాచారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, సామ భీమ్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, కాకుమాను సునీల్, రేవల్లే యాదగిరి, అమరేందర్ రెడ్డి, మేతరి దర్శన్‌తో పాటు జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కారుకు ప్రమాదం..

రంగారెడ్డి : కాంగ్రెస్ ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూరి వెంకట్ ప్రయాణిస్తున్న కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. రంగారెడ్డి జిల్లా కొత్తూరు జంక్షన్ సమీపంలోని జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది. తిరుపతి నుంచి హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా ఆయన కారు ముందున్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. అయితే బల్మూరి వెంకట్, ఆయన సతీమణి ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

భారత్ ఆర్థిక సంక్షోభం దిశగా పయనం.. రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు!



న్యూఢిల్లీ,భారత ఆర్థిక పరిస్థితిపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశం ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తోందని, నిరుద్యోగం, విద్యా వ్యవస్థలో సమస్యలు తీవ్ర సవాళ్లుగా మారాయని అన్నారు. అమెరికా పర్యటనలో భాగంగా న్యూయార్క్‌లోని కొలంబియా యూనివర్సిటీలో విద్యార్థులు, అధ్యాపకులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ ఆర్థిక విపత్తు అంచున ఉందని అభిప్రాయపడ్డారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, విద్యా వ్యవస్థలోనూ అనేక లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను పట్టించుకోకుండా పక్కన పెట్టడం వల్ల ప్రయోజనం ఉండదన్నారు. భారత ఆర్థిక నమూనా దాదాపు పదేళ్ల క్రితమే ఆశించిన ఫలితాలను ఇవ్వడం ఆపేసిందని విమర్శించారు. ప్రస్తుత ఆర్థిక విధానాల్లో మార్పులు తీసుకురాకపోతే భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

యువతకు ఉద్యోగ భరోసా ఏది?

భారత యువత ఎదుర్కొంటున్న సమస్యలను రాహుల్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా చదువుకున్న మధ్యతరగతి కుటుంబాల యువతలో భవిష్యత్తుపై ఆందోళన పెరుగుతోందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించినప్పటికీ తగిన ఉద్యోగాలు లభిస్తాయనే నమ్మకం చాలామందిలో లేదని పేర్కొన్నారు. డిగ్రీలు పొందిన తర్వాత కూడా ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ఒకప్పుడు ప్రధాని మోదీపై ఆశలు పెట్టుకున్న కుటుంబాల యువతలోనూ ఇప్పుడు అసంతృప్తి కనిపిస్తోందని వ్యాఖ్యానించారు.

మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియాపై విమర్శలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా కార్యక్రమాలు దేశంలో ఆశించిన స్థాయిలో ఉద్యోగాలను సృష్టించలేకపోయాయని రాహుల్ విమర్శించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వ్యవసాయ రంగమే భారత ఆర్థిక వ్యవస్థకు ప్రధాన బలమని పేర్కొన్నారు. ఈ రంగాలను బలోపేతం చేయకుండా ఉపాధి సమస్యను పరిష్కరించడం సాధ్యం కాదన్నారు. ముఖ్యంగా తయారీ రంగాన్ని పునర్నిర్మించి, మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

కొద్దిమంది చేతుల్లోనే సంపద!

దేశంలోని సంపద, ఆర్థిక అవకాశాలు కొద్దిమంది పెద్ద పారిశ్రామికవేత్తల చేతుల్లో కేంద్రీకృతమవుతున్నాయని రాహుల్ ఆరోపించారు. ఈ సందర్భంగా గౌతమ్ అదానీ, ముకేశ్ అంబానీల పేర్లను ప్రస్తావించారు. చిన్న వ్యాపారాలు, మధ్య తరహా పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం లభించడం లేదని విమర్శించారు. దేశంలో ఉపాధి అవకాశాలు పెరగాలంటే చిన్న వ్యాపారాలు, వ్యవసాయం, తయారీ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ కౌంటర్

రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి మాట్లాడుతూ.. విదేశీ పర్యటనలకు వెళ్లిన ప్రతిసారీ రాహుల్ గాంధీ భారత్‌పై ప్రతికూల వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా ఉందని పేర్కొన్నారు. అంతర్జాతీయ సంస్థలు భారత ఆర్థిక వృద్ధిపై సానుకూల అంచనాలు వ్యక్తం చేస్తున్నాయని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశాన్ని ఆర్థిక విపత్తు అంచున ఉందని పేర్కొనడం సరికాదని బీజేపీ కౌంటర్ ఇచ్చింది.

చికాగో యూనివర్సిటీలో తదుపరి ప్రసంగం

రెండు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా రాహుల్ గాంధీ కొలంబియా యూనివర్సిటీలో విద్యార్థులు, అధ్యాపకులతో సమావేశమై పలు అంశాలపై మాట్లాడారు. నిరుద్యోగం, విద్యా వ్యవస్థ, తయారీ రంగం, యువత భవిష్యత్తుపై తన అభిప్రాయాలను వెల్లడించారు. నవంబర్ 18న చికాగో యూనివర్సిటీలోనూ ఆయన ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా ఆయన చేసే వ్యాఖ్యలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

తెలంగాణ నీళ్లు ఆంధ్రార్పణం, సముద్రార్పణం..



హైదరాబాద్,తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణ విషయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ఎంపీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. నాగార్జునసాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 90 టీఎంసీల నీటిని తరలించేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. తాగునీరు, సాగునీటి అవసరాలపై ప్రభుత్వానికి కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించడంతో పాటు, భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారా.?

రాష్ట్రంలో బోర్లు వేసినా నీళ్లు పడక తాగునీటి సంక్షోభం నెలకొన్న తరుణంలో, సాగర్‌లో సొరంగం తవ్వి 90 టీఎంసీల నీటిని తరలించే ఏపీ ప్రయత్నాలను ఎలా సమర్థిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ నీళ్లను రేవంత్ రెడ్డి ఓ వైపు ఆంధ్రార్పణం, మరోవైపు సముద్రార్పణం చేస్తున్నారని మండిపడ్డారు. అక్టోబర్‌కు ముందే ఏపీ నీటి తరలింపుపై ప్రభుత్వం ఎందుకు మేల్కొనలేదని, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు వద్ద ఏమైనా నిరసన తెలిపిందా లేదా ఫిర్యాదు చేసిందా అని నిలదీశారు. కేఆర్ఎంబీలో తెలంగాణకు ప్రాతినిధ్యం లేకుండా పోయిందని, రాష్ట్ర హక్కుల గురించి మాట్లాడేవారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణకు మిగిలిన 40 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాలకు కేటాయించాలని కేఆర్ఎంబీకి లేఖ రాశారా అని కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల తాగునీటి అవసరాలకు కృష్ణా జలాల్లో ఎంత నీటిని కేటాయించారన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో ఎంత నీటిని నిల్వ ఉంచుతున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

బీజేపీ ఎంపీలకి ప్రశ్నలు

తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రాష్ట్ర నీటి దోపిడీ జరుగుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ నీటి హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, ఏపీ చేపడుతున్న ప్రాజెక్టును నిలిపివేసేలా కేఆర్ఎంబీకి తక్షణమే ఆదేశాలు ఇప్పించాలని స్పష్టం చేశారు. 'సమైక్య రాష్ట్రంలో పోతిరెడ్డిపాడు నుంచి నీళ్లు తీసుకెళ్లారు. ఇప్పుడు సాగర్ నుంచి నీళ్లు తీసుకెళ్తున్నారు. ఇంత జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుంది?. తాగునీరు పేరు చెప్పి 90వీజల నీళ్లను తీసుకెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నారు. సాగర్‌లో 510 అడుగుల కంటే కింద పొక్కుపెట్టి నీళ్లు తీసుకెళ్తున్నా ఆ జిల్లా మంత్రికి పట్టింపు లేదు. శ్రీశైలంలో కూడా జల దోపిడీ జరుగుతోంది. సాగర్ కుడి కాలువ కింద క్రాప్ హాలీడే లేదు. కానీ ఎడమ కాలువ కింద క్రాప్ హాలీడే ప్రకటించారు. ఒకే ప్రాజెక్టు కింద ఈ పరిస్థితి ఏంటి?' -కేటీఆర్

బీఆర్ఎస్ కార్యాచరణ ఇదే..

ఏపీ నీటి తరలింపును తక్షణమే నిలిపివేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ తరఫున కేఆర్ఎంబీకి లేఖ రాస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. అవసరమైతే ఈ అంశాన్ని న్యాయస్థానాల దృష్టికి తీసుకెళ్లి న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మొహమాటాలు ఉండొచ్చేమో కానీ, తెలంగాణ నీటి హక్కుల విషయంలో బీఆర్ఎస్‌కు ఎలాంటి మొహమాటాలు లేవని స్పష్టం చేశారు. సాగర్‌ను ఇష్టానుసారంగా తరలించుకుపోతుంటే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

ప్రజలను చైతన్య పరుస్తాం..

కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో జరుగుతున్న నీటి తరలింపును ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో బహిరంగ సభలు నిర్వహించి రైతులు, ప్రజలను చైతన్యపరుస్తామని కేటీఆర్ ప్రకటించారు. నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందని, అవసరమైతే ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

తెలంగాణ ఓటర్ల జాబితాపై ఈసీ కీలక నిర్ణయం



హైదరాబాద్, నవంబరు 18 తెలంగాణ ఓటర్ల జాబితాపై ఎన్నికల సంఘం అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.ూాణ జాబితాలో ఉన్న ఓటర్లకు మరో అవకాశం కల్పించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని వారికి ఊరట కల్పించారు. గైర్హాజరు, వలస, మరణం, డూప్లికేట్ కేటగిరీల్లో ఉన్నవారికి అవకాశం ఇచ్చారు. నవంబరు 18వ తేదీలోగా ఎన్యూమరేషన్ ఫారాలను ముద్రించాలని పేర్కొన్నారు. నవంబరు 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఫారాల పంపిణీ, సేకరిస్తున్నట్లు తెలిపారు.డిసెంబరు 10వ తేదీలోగా ఫారాల పరిష్కార ప్రక్రియ పూర్తి చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. సర్ (ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియలో కీలక మార్పులు చేసినట్లు తెలిపారు. డిసెంబరు 15వ తేదీ వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ, ఆయా సమస్యలు పరిష్కరించనున్నట్లు చెప్పారు. డిసెంబరు 22వ తేదీన తెలంగాణ తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఓటర్ల సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్-1950లో సంప్రదించాలని ఎన్నికల సంఘం అధికారులు పేర్కొన్నారు.

విద్య, క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



సత్తుపల్లి : విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ యూనిట్‌ను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో పాఠశాలలో రూ.2 లక్షల వ్యయంతో ఆర్వో వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో ఇదే ట్రస్ట్ ద్వారా పాఠశాల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తోందని అన్నారు. విద్యతో పాటు క్రీడా రంగాల్లోనూ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, క్రీడలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం నుంచి అనేక మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి బంగారు

నేను పదవుల కోసం పాకులాడడం లేదు...

మునుగోడు,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకూ సమానంగా అభివృద్ధి నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, కొందరు మంత్రుల నియోజకవర్గాలకే అధికంగా నిధులు కేటాయిస్తూ.. మిగిలిన ప్రాంతాలను పట్టించుకోకపోవడం సరికాదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి అందరికీ తండ్రిలా ఉండాలి..

ముఖ్యమంత్రి అంటే రాష్ట్ర ప్రజలందరికీ తండ్రి లాంటి వారని రాజగోపాల్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఏ ఒక్క ప్రాంతం పట్ల వివక్ష చూపకుండా అన్ని నియోజకవర్గాలను సమానంగా చూడాలని సూచించారు. అభివృద్ధి విషయంలో ప్రాంతాల మధ్య తేడాలు చూపకుండా అందరికీ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని హితవు పలికారు.

కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఏది?

పార్టీ కోసం కష్టపడి పనిచేసిన అసలైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించడం లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన వారి కారణంగా పాత నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ అంశాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు.



మునుగోడు బిల్లులపై అసహనం

తన నియోజకవర్గమైన మునుగోడులో అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. వాటిని విడుదల చేయడంతో పాటు కొత్త పనులకు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినప్పటికీ స్పందన లేదని అసహనం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన విజ్ఞప్తులను పట్టించుకోకపోవడంపై ఆయన బహిరంగంగానే తన అసంతృప్తిని వెళ్లగక్కారు.



సంపాదకీయం

గురువారం 19-11-2026

డీ లిమిటేషన్ బిల్లు..కాంగ్రెస్ ఒంటరి

దేశవ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై జాతీయ రాజకీయాల్లో అనూహ్యమైన ఏకాభిప్రాయం దిశగా అడుగులు పడుతున్నాయి. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై జాతీయ రాజకీయాల్లో అనూహ్యమైన ఏకాభిప్రాయం దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. గత ఏప్రిల్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును మూకుమ్మడిగా వ్యతిరేకించి అడ్డుకున్న ప్రతిపక్ష ఇండియా కూటమిలోని కీలక భాగస్వామ్య పక్షాలు, ఇప్పుడు తమ వైఖరిని మార్చుకుని సానుకూల సంకేతాలు ఇస్తున్నాయి. ముఖ్యంగా జనాభా ప్రాతిపదికన కాకుండా, అన్ని రాష్ట్రాల్లోనూ సమానంగా 50 శాతం ఫ్లాట్ పెంపు ప్రతిపాదనకు ఎన్సీపీ శరద్ పవార్ వర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలే బహిరంగంగానే మద్దతు ప్రకటించడం జాతీయ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటివరకు ఈ ప్రక్రియపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ప్రతిపక్ష ఇండియా కూటమిలోని కీలక భాగస్వామ్య పక్షాలు సైతం ఇప్పుడు తమ వైఖరిని మార్చుకుని సానుకూల సంకేతాలు ఇస్తున్నాయి., ముఖ్యంగా ఎన్సీపీ శరద్ పవార్ వర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలే బహిరంగంగానే 50 శాతం ఫ్లాట్ పెంపు ప్రతిపాదనకు మద్దతు ప్రకటించడం, ఇతర ప్రాంతీయ పార్టీలు పరోక్షంగా సమ్మతి తెలపడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ కీలక రాజ్యాంగ సవరణ బిల్లు విషయంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ దాదాపు ఒంటరిగా మిగిలిపోయే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.గతంలో జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయంటూ డీఎంకే, బీఆర్ఎస్ వంటి పార్టీలు గట్టిగా వ్యతిరేకించాయి. అయితే, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నట్లుగా భావిస్తున్న ప్రో-రేటా .. అన్ని రాష్ట్రాలకు సమాన నిష్పత్తిలో 50 శాతం సీట్లు పెంచే ఫార్ములాపై ఈ పార్టీలలో సానుకూలత వ్యక్తమవుతోంది. ప్రస్తుతం 543గా ఉన్న లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచితే ఆ సంఖ్య సుమారు 814 లేదా 815కి చేరుతుంది. ఈ లెక్కన తమిళనాడు సీట్లు 39 నుంచి 58?59కి, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల సీట్లు 42 నుంచి 63కి ..తెలంగాణ 25?26, ఏపీ 37?38 , మహారాష్ట్ర సీట్లు 48 నుంచి 72కి, ఉత్తరప్రదేశ్ సీట్లు 80 నుంచి 120కి పెరుగుతాయి. ఏ రాష్ట్రానికీ ప్రస్తుతమున్న తినిధ్యం వాటా తగ్గకపోవడంతో ప్రాంతీయ పార్టీలకు ఎలాంటి అభ్యంతరం లేకుండా పోయింది.సమాజ్‌వాదీ పార్టీ , డీఎంకే, ఎన్సీపీ, బీఆర్ఎస్ వంటి ప్రాంతీయ పార్టీలకు సీట్ల పెంపు అనేది సంస్థాగతంగా పెద్ద ప్లస్ పాయింట్‌గా మారనుంది. ఒక నియోజకవర్గంలో ప్రస్తుతం 20 నుంచి 25 లక్షల మంది ఓటర్లు ఉండటంతో ప్రజాప్రతినిధులపై పనిభారం పెరిగిందని, 50 శాతం సీట్లు పెరిగితే తమ పార్టీలోని ద్వితీయ శ్రేణి నేతలకు ఎక్కువ టికెట్లు ఇచ్చే అవకాశం దక్కుతుందని ప్రాంతీయ పార్టీల అధినేతలు భావిస్తున్నారు. అందుకే, సుప్రియా సూలే స్వయంగా తమ బారామతి నియోజకవర్గ ఓటర్ల సంఖ్య 22 లక్షలకు చేరిన గణాంకాలను ఉదహరిస్తూ డీలిమిటేషన్ అవసరాన్ని సమర్థించారు.ఇదే తరహాలో ఉత్తరప్రదేశ్‌లో అఖిలేష్ యాదవ్, తమిళనాడులో స్టాలిన్ వర్గాలు సైతం తమ రాష్ట్రాల వాటా తగ్గనంత వరకు ఈ బిల్లును అడ్డుకోవాల్సిన అవసరం లేదనే అభిప్రాయానికి వచ్చినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.మరోవైపు, కాంగ్రెస్ పార్టీ మాత్రం లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచకుండా, ప్రస్తుతం ఉన్న 543 సీట్ల పరిధిలోనే పునర్విభజన జరగాలని పట్టుబడుతోంది. కాంగ్రెస్ ఈ ప్రతిపాదనను వ్యతిరేకించడం వెనుక ప్రజా ప్రయోజనాల కంటే ఆ పార్టీ అంతర్గత రాజకీయ లెక్కలే ఎక్కువగా ఉన్నాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో సంస్థాగతంగా బలహీనంగా ఉన్న కాంగ్రెస్‌కు, సీట్ల సంఖ్య 815కు పెరిగితే ఆ స్థాయిలో అభ్యర్థులను నిలబెట్టడం, ఎన్నికల వ్యయాన్ని భరించడం పెను సవాలుగా మారుతుంది. పైగా, దక్షిణాదిలో ఉన్న కొద్దిపాటి పట్టు కూడా జాతీయ స్థాయిలో పెరిగే సీట్ల ముందు చిన్నదిగా కనిపిస్తుందనే ఆందోళన ఆ పార్టీలో ఉంది. అయితే, కాంగ్రెస్ సొంత రాజకీయ ఇబ్బందుల కోసం మిత్రపక్షాలు తమ రాష్ట్రాలకు వచ్చే అదనపు సీట్ల అవకాశాన్ని వదులుకోవడానికి సిద్ధంగా లేవు.పార్లమెంటరీ గణాంకాల పరంగా చూస్తే, రాజ్యాంగ సవరణ బిల్లు ఆర్టికల్ 368 ప్రకారం ఆమోదం పొందాలంటే లోక్‌సభలో హాజరై ఓటు వేసే వారిలో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. ప్రస్తుతం ఎన్డీఏ కూటమికి లోక్‌సభలో 293 మంది సభ్యుల బలం ఉండగా, రాజ్యసభలోనూ మెజారిటీ ఉంది. దీనికి తోడు ఎన్సీపీ 8 మంది ఎంపీలు ,డీఎంకే 22 , సమాజ్‌వాదీ పార్టీ 37 , తృణమూల్ కాంగ్రెస్ 29 , వైసీపీ 4 వంటి పార్టీలు బిల్లుకు అనుకూలంగా ఓటు వేసినా లేదా ఓటింగ్‌కు గైర్హాజరైనా సభలో ఉన్న సభ్యుల సంఖ్య తగ్గి ఎన్డీఏకు మూడింట రెండొంతుల మెజారిటీ అత్యంత సులువుగా లభిస్తుంది. యితే, సీట్ల పెంపు వల్ల తమ రాష్ట్రాలకు అదనపు ప్రాతినిధ్యం, నేతలకు కొత్త రాజకీయ అవకాశాలు లభిస్తాయని భావిస్తున్న ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ అభ్యంతరాలను పట్టించుకునే స్థితిలో లేవు. ఒక కీలక రాజ్యాంగ సవరణ బిల్లు విషయంలో విపక్ష కూటమిలో ఏర్పడిన ఈ చీలిక బీజేపీకి బలమైన రాజకీయ అస్త్రంగా మారింది. మిత్రపక్షాలైన ప్రాంతీయ పార్టీలే కేంద్ర ప్రతిపాదనకు తలూపుతుండటంతో, కాంగ్రెస్ పార్టీ తన వ్యతిరేకతను కొనసాగిస్తే మహిళా రిజర్వేషన్లకు, ప్రజాస్వామ్య విస్తరణకు కాంగ్రెస్ అడ్డుపడుతోంది అనే ముద్ర పడే ప్రమాదం ఉంది. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ తన పట్టును వీడి ఏకాభిప్రాయానికి వస్తుందా, లేక ఒంటరి పోరాటానికే సిద్ధమవుతుందా అనేది ఇప్పుడు అత్యంత ఆసక్తికరంగా మారింది.అంతేకాకుండా, మహిళా రిజర్వేషన్ బిల్లు నారీ శక్తి వందన్ అధినియం అమలు కూడా డీలిమిటేషన్‌తో ముడిపడి ఉన్నందున, ఈ బిల్లును వ్యతిరేకిస్తే మహిళా వ్యతిరేక ముద్ర పడుతుందనే భయంతో చాలా పార్టీలు మద్దతు పలకక తప్పని పరిస్థితి నెలకొంది. వెరసి, కాంగ్రెస్ ఎంతగా వ్యతిరేకించినా, ప్రాంతీయ పార్టీల సహకారంతో కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ రాజ్యాంగ సవరణను పార్లమెంట్‌లో సునాయాసంగా పూర్తి చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

అందుబాటులోకి తిరుమలలోని ఎస్వీ మ్యూజియం

తిరుమల, తిరుమలలో ఎట్టకేలకు దాదాపు ఏడేళ్ల తర్వాత తిరుమలలోని ఎస్వీ మ్యూజియం తిరిగి భక్తుల సందర్శనకు అనుమతిస్తున్నారు. ఆధునికీకరణ పేరుతో మూతబడిన ఈ మ్యూజియం నేటి నుంచి అందుబాటులోకి వస్తోంది. ఈ నెల 15 వరకు ట్రయల్ రన్ నిర్వహించారు.. నేటి నుంచి భక్తులకు అనుమతి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మ్యూజియంలోకి అనుమతిస్తారు. మ్యూజియంలోకి ప్రవేశ రుసుమును రూ.50గా ఫిక్స్ చేశారు.కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల క్షేత్రం ఆధ్యాత్మికతకు మాత్రమే కాదు.. అద్భుతమైన చరిత్రకు, అపురూపమైన శిల్పకళా సంపదకు, సనాతన ధర్మ వైభవానికి కూడా నిలయం. తరతరాలుగా భక్తులు ఆరాధిస్తున్న శ్రీవారి దివ్యక్షేత్ర విశిష్టతను, వేల సంవత్సరాల చారిత్రక వారసత్వాన్ని, భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను ఒకే చోట ఆవిష్కరించే అద్భుత వేదికగా తిరుమలలో నూతనంగా ఆధునీకరించిన శ్రీ వేంకటేశ్వర మ్యూజియం రూపుదిద్దుకుంది. కొండపై నూతనంగా ఆధునీకరించిన శ్రీ వేంకటేశ్వర మ్యూజియం సందర్శనకు భక్తుల్ని నేటి నుంచి అనుమతిస్తున్నారు. నవంబర్ 15వ తేదీ వరకు ట్రయల్ రన్ పూర్తి చేసి.. నేటి నుంచి భక్తుల్ని సందర్శనకు అనుమతిస్తున్నారు. ఈ మేరకు మ్యూజియం ప్రవేశ రుసుమును రూ.50గా నిర్ణయించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భక్తులు మ్యూజియంను సందర్శించవచ్చు. సాయంత్రం 4 గంటల వరకు టికెట్లు కేటాయిస్తారు.ఒకవైపు భక్తి భావాన్ని పెంపొందిస్తూ.. మరోవైపు చరిత్రను కళ్లకు కడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విశ్వ రహస్యాలను పరిచయం చేస్తూ రూపొందించిన ఈ మ్యూజియం నిజంగా ఒక కలియుగ బ్రహ్మాండం అంటున్నారు. తిరుమలలో సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో నాలుగు అంతస్తులుగా ఎస్వీ మ్యూజియాన్ని ఆధునీకరించారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సాంకేతిక సహకారంతో రూపొందించిన ఈ మ్యూజియంలో 14 ప్రత్యేక గ్యాలరీలు ఉన్నాయి. సుమారు 8,000కు పైగా పురాతన కళాఖండాలు, చారిత్రక వస్తువులు, శిల్పాలు, అరుదైన సంపదతో పాటు డిజిటల్ ప్రదర్శనలు సందర్శకులకు కనువిందు చేయనున్నాయి.ప్రతి గ్యాలరీ ఒక ప్రత్యేక అంశాన్ని ప్రతిబింబించేలా రూపొందించడం ఈ మ్యూజియం ప్రత్యేకత. శ్రీ వేంకటేశ్వరస్వామివారి దివ్యరూపం, ఆలయ చరిత్ర, భారతీయ శిల్పకళ, దేవాలయ నిర్మాణ వైభవం, సంగీతం, నృత్యం, పూజా సంప్రదాయాలు, పురాతన ఆయుధాలు ఇలా విభిన్న అంశాలు ఇక్కడ కొలువుదీరాయి. భారతీయ సంస్కృతిలో శిల్పకళకు ప్రత్యేక స్థానం ఉంది. రాతి శిల్పాలు, కాంస్య విగ్రహాలు ఆనాటి కళాకారుల నైపుణ్యానికి, భక్తి భావానికి ప్రతీకలు. మ్యూజియంలోని స్టోన్ స్కల్ప్చర్, బ్రాంజ్ స్కల్ప్చర్ గ్యాలరీలు ఈ కళా వైభవాన్ని సందర్శకులకు పరిచయం చేస్తాయి. దేవాలయ నిర్మాణ శైలి, శిల్పాల వెనుక ఉన్న ఆధ్యాత్మిక భావనలు, శతాబ్దాల నాటి కళా సంప్రదాయాలను తెలుసుకునే అవకాశం ఇక్కడ లభిస్తుంది. తిరుమల ఆలయ నిర్మాణ చరిత్ర, దాని పరిణామ క్రమం, దాతలు అందించిన కానుకలు, పూజా విధానాలకు సంబంధించిన అంశాలు భక్తులకు విశేష ఆసక్తిని కలిగిస్తాయి తెలుగు పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులు రచించిన వేలాది సంకీర్తనలు శ్రీవారి భక్తి వైభవాన్ని ప్రపంచానికి చాటాయి. అన్నమయ్య, నాణేల చరిత్రకు సంబంధించిన గ్యాలరీతో పాటు సంప్రదాయ సంగీత వాయిద్యాల ప్రదర్శన కూడా మ్యూజియంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. భారతీయ సంగీతం, నృత్యం, శిల్పకళల సమ్మేళనాన్ని ప్రతిబింబించే ప్రదర్శనలు మన



కళా వారసత్వాన్ని కొత్త తరాలకు పరిచయం చేస్తాయి. ఈ మ్యూజియంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నది బ్రహ్మాండం గ్యాలరీ. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రూపొందించిన ఈ గ్యాలరీలో విశ్వం, సృష్టి రహస్యాలు, బ్రహ్మాండ విస్తృతి వంటి అంశాలను వినూత్నంగా ఆవిష్కరించనున్నారు.హోలోగ్రాఫిక్ ప్రదర్శనలు, 360 డిగ్రీల సౌండ్ అనుభూతి, డిజిటల్ విజువల్స్ వంటి ఆధునిక సాంకేతికతతో సందర్శకులకు సరికొత్త అనుభవాన్ని అందించనుంది. సాధారణంగా పుస్తకాల్లో చదివే విశ్వ సంబంధిత అంశాలను దృశ్యానుభూతి ద్వారా తెలుసుకునే అవకాశం కల్పించడం ఈ గ్యాలరీ ప్రత్యేకత. గత వైభవాన్ని భద్రపరచడమే కాకుండా, దానిని భావితరాలకు అర్థమయ్యే రీతిలో అందించడమే ఆధునిక మ్యూజియంల లక్ష్యం. ఈ దిశగా ఎస్వీ మ్యూజియంలో సంప్రదాయ కళాఖండాలతో పాటు డిజిటల్ ఆర్ట్రెవ్స్, ఆధునిక ప్రదర్శన సాంకేతికతకు ప్రాధాన్యం కల్పించారు. భక్తులు కేవలం ప్రదర్శన వస్తువులను చూడటమే కాకుండా వాటి వెనుక ఉన్న చరిత్ర, విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను తెలుసుకునేలా ఈ మ్యూజియాన్ని తీర్చిదిద్దారు.నేటి తరానికి తిరుమల చరిత్రను పరిచయం చేయడంతో పాటు భావితరాలకు అపురూపమైన వారసత్వ సంపదను అందించడం ఈ మ్యూజియం ప్రధాన ఉద్దేశం. ముఖ్యంగా విద్యార్థులు, పరిశోధకులు, చరిత్రకారులు, కళాభిమానులకు ఇది ఒక విజ్ఞాన భాండాగారంగా ఉపయోగపడనుంది. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు తిరుమల క్షేత్ర చరిత్ర, ఆలయ సంప్రదాయాలు, శిల్పకళా వైభవం, సనాతన సంస్కృతిని మరింత లోతుగా తెలుసుకునేందుకు ఈ మ్యూజియం చక్కని అవకాశాన్ని కల్పించనుంది. తిరుమల క్షేత్ర పవిత్రతను, చారిత్రక సంపదను పరిరక్షిస్తూ భక్తులకు మరింత సమగ్ర అనుభూతిని అందించాలనే లక్ష్యంతో టీటీడీ ఈ మ్యూజియాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆధునీకరించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 2026 సెప్టెంబర్ 16న నూతన మ్యూజియం ప్రారంభమైంది.భక్తి, చరిత్ర, కళ, సంస్కృతి, విజ్ఞానం, సాంకేతికత.. ఇలా ఎన్నో విశిష్టతల సమాహార రంగా రూపుదిద్దుకున్న ఎస్వీ మ్యూజియం తిరుమల క్షేత్రానికి మరో ఆధ్యాత్మిక ఆకర్షణగా నిలవనుంది. శ్రీవారి దర్శనం భక్తులకు ఆధ్యాత్మిక పరవశాన్ని అందిస్తే.. ఈ మ్యూజియం ఆ దివ్యక్షేత్రం వెనుక ఉన్న అపారమైన చరిత్రను, సంస్కృతిని, బ్రహ్మాండమైన వైభవాన్ని పరిచయం చేయనుంది. ఇది కేవలం ఒక మ్యూజియం కాదు.. కలియుగ దైవం కొలువైన దివ్యక్షేత్ర చరిత్రను, భారతీయ సనాతన సంస్కృతిని, విశ్వ వైభవాన్ని ఒకే చోట ఆవిష్కరించే కలియుగ బ్రహ్మాండం.

టాటా గ్రూప్‌లో ఒకవైపు ఆధిపత్య పోరు

ముంబై, టాటా గ్రూప్‌లో గత కొంత కాలంగా వివాదాలకు కేంద్రంగా నిలుస్తున్న సంగతి తెలిసిందే. ఇక్కడ ఇప్పటికే ఒకవైపు టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్, అందులో మెజార్టీ వాటా ఉన్న టాటా ట్రస్ట్స్ మధ్య ఆధిపత్య పోరు కనిపిస్తోంది. ఈ క్రమంలోనే నాయకత్వ సంక్షోభం నెలకొంది. ఈ గొడవల మధ్య టాటా సన్స్ లిస్టింగ్ ఇష్యూ ఉంది. టాటా సన్స్‌ను నిబంధనల ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ చేయాలని ఆర్బీఐ ఎప్పటినుంచో చెబుతున్నా దానిని పక్కనబెట్టి అనవసర వివాదాల్లో చిక్కుకుంటోంది. ఈ నేపథ్యంలోనే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి లిస్టింగ్ విషయమై టాటా సన్స్‌ను హెచ్చరించింది. ఈ మేరకు టాటా సన్స్ సీఎఫ్ఓ (చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్) లేఖ రాసింది. ఇక్కడ అప్పర్ లేయర్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీస్ మార్గదర్శకాల్ని కచ్చితంగా పాటించాల్సిందేనని, లిస్టింగ్ కూడా ఇందులోకే వస్తుందని స్పష్టం చేసింది.ఇక్కడ నిబంధనలు, నియంత్రణా మార్గదర్శకాలకు సంబంధించి టాటా సన్స్ అక్టోబర్ 6న ఆర్బీఐని స్పందన కోరింది. ఈ నేపథ్యంలో తాజాగా నవంబర్ 16న ఆర్బీఐ నుంచి రెస్పాన్స్ అందుకుంది. ఔఈఅ– ఐఒ కింద వర్తించే నిబంధనలు, మార్గదర్శకాలు అన్నీ పాటించాలని ఆర్బీఐ సూచించింది. దీని ప్రకారం టాటా సన్స్ కచ్చితంగా స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ కావాల్సిందేనని తేల్చిచెప్పింది. నవంబర్ 26న టాటా సన్స్ బోర్డు కీలక సమావేశం నిర్వహిస్తున్న తరుణంలో దానికి 10 రోజుల ముందుగా ఆర్బీఐ నుంచి లేఖ రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.వాస్తవానికి టాటా సన్స్ లిస్టింగ్‌కు సంబంధించి ఆర్బీఐ 2022, సెప్టెంబర్ 30న తొలిసారి ఆదేశాలు జారీ చేసింది. అప్పర్ లేయర్ జాబితాలో చేరిన కారణంగా లిస్టింగ్ కావాలని టాటా సన్స్ సహా మరికొన్ని కంపెనీలను ఆదేశించింది. అప్పుడు సుమారు 16 కంపెనీలను ఆర్బీఐ ఈ జాబితాలో చేర్చగా 14 కంపెనీలు విలీనం లేదా ఐపీఓల ద్వారా మార్కెట్లో లిస్ట్ అవ్వగా, సంఘ్వీ ఫైనాన్స్ పబ్లిక్ ఫండ్స్ తీసుకోకపోవడం వల్ల ఈ జాబితా నుంచి బయటికి వచ్చింది. ఇక ప్రస్తుతానికి టాటా సన్స్ ఒక్కటే మిగిలి ఉంది.ఆర్బీఐ ఈ జాబితాలో చేర్చినప్పటి నుంచి మూడేళ్లలోగా ఏ కంపెనీ అయినా లిస్టింగ్ కావాలి. దీనికి గడువు 2025 సెప్టెంబర్ 30 గానే ఉంది. కానీ ఇప్పటికే నాలుగేళ్లు దాటిపోయింది. ఈ క్రమంలోనే లిస్టింగ్ నుంచి తప్పించుకోవడానికి టాటా సన్స్ ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తోంది. తమ కోర్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ లైసెన్స్ కూడా తిరిగిస్తామని దరఖాస్తు చేసుకుంది. దీనిని ఆర్బీఐ తిరస్కరించింది. ఇక్కడ బోర్డు లిస్టింగ్‌కు సుముఖంగానే ఉన్నట్లు తెలుస్తున్నా, టాటా ట్రస్ట్స్ అధినేత నోయల్ టాటా దీనిని వ్యతిరేకిస్తున్నారు. టాటా సన్స్ లిస్టింగ్ అయితే గ్రూప్ వ్యాపార విలువలు దెబ్బతింటాయని, 30–40 వేల మంది వాటాదారులు చేరితే ఒత్తిడి ఉంటుందని చెబుతున్నారు. భవిష్యత్తులో లాభాలకే అధిక ప్రాధాన్యం ఇచ్చే అవకాశం రావొచ్చని, సేవా కార్యక్రమాలు పక్కదారి పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆర్బీఐ లేఖ నేపథ్యంలో మరి ఇప్పుడు టాటా సన్స్ లిస్టింగ్‌కు సంబంధించి ఎలాంటి నిర్ణయం వస్తుందో వేచి చూడాలి.

యుపిలో ప్రధాన పార్టీల మల్లగుల్లాలు



లక్నో:కమల నాథులకు జవసత్వాలు అందిస్తున్న రాష్ట్రాల్లో అతి ముఖ్యమైన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు మరో మూడు, నాలుగు నెలల్లో జరగనున్నాయి. అయితే రాష్ట్రం లోని ప్రధాన రాజకీయ పక్షాలు ప్రస్తుతం తీవ్రమైన అంతర్గత విభేదాలతో సతమతమవుతున్నాయి. ఈ అంతర్గత కలహాలు ఆయా పార్టీల ఎన్నికల విజయావకాశాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితిని పసిగట్టిన బిజెపి సోమవారం నుంచి రెండు రోజుల పాటు మేధోమథన సమావేశాలను నిర్వహిస్తోంది. పార్టీ బలాలు, బలహీనతలు ఈ సమావేశాల్లో సమీక్షించనున్నారు. ఉత్తరప్రదేశ్ రాజకీయ పరిస్థితులు, భౌగోళిక , రాజకీయ పరిణామాలపై పూర్తి అవగాహన ఉన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా గత కొన్ని నెలలుగా తరచూ ఈ రాష్ట్రాన్ని సందర్శిస్తూ ఈ ఎన్నికల్లో తమ పార్టీ మూడోసారి హ్యాట్రిక్ సాధించడానికి వ్యూహాలను రూపొందిస్తున్నారు.2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో బిజెపి ఆర్ఎస్ఎస్‌కు మధ్య సరైన సమన్వయం లోపించడంతో బిజెపి తీవ్ర నష్టం జరిగింది. ఈసారి అలాంటి పరిస్థితి తలెత్తకుండా ఆర్ఎస్ఎస్ మద్దతుతో పోలింగ్ బూత్ స్థాయిలో కూడా సమన్వయం ఉండేలా పర్యవేక్షణ చేపట్టాయి. ప్రస్తుతం బిజెపి రాష్ట్ర కార్యకర్తల్లో క్షేత్రస్థాయిలో నిర్లిప్తత, అలసత్వం నెలకొంది. పార్టీకి మొదటి నుంచి విధేయంగా పనిచేస్తున్న కార్యకర్తలను పక్కనపెట్టి కొత్తవారికి పార్టీలో ప్రాధాన్యం ఇస్తున్నారన్న అసంతృప్తి ఎక్కువగా ఉంటోంది. దీనికి తోడు స్థానిక నాయకుల్లో విభేదాలు నెలకొన్నాయి. ఇటీవల వెలువడిన శాసనమండలి ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే మొత్తం 11స్థానాల్లో బిజెపికి ఆరు, సమాజ్‌వాదీ పార్టీకి ఐదు స్థానాలు కైవసం కావడంతో సమాజ్‌వాదీ పార్టీకి కొత్త బలం వచ్చింది. ఇప్పటికీ ఆ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు ఉంది.అయితే సమాజ్‌వాదీ పార్టీకి మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్ మాత్రం, సమాజ్‌వాదీ పార్టీకి ఇవ్వాల్సిన సీట్ల విషయంలో ఏమాత్రం తగ్గడానికి సిద్ధంగా లేదు. మొత్తం 403 అసెంబ్లీ స్థానాల్లో తాము 189 నుంచి 200 స్థానాల్లో పోటీ చేస్తామని డిమాండ్ చేస్తోంది. దీంతో ఇండియా కూటమిలో పార్టీల మధ్య సీట్ల పంపకంలో విభేదాలు తలెత్తే పరిస్థితి కనిపిస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీలు పరస్పర అవగాహనతో కలిసి పోటీ చేసి మంచి ఫలితాలను సాధించాయి. 2022లో కాంగ్రెస్ పోటీ చేసిన 399 స్థానాల్లో కేవలం 2.33 శాతం ఓట్లను మాత్రమే సాధించగలిగింది. అదే సమయంలో సమాజ్‌వాదీ పార్టీ తాను పోటీ చేసిన 347 స్థానాల్లో 111 స్థానాలను గెలుచుకుని 32% ఓట్లను సాధించింది. అలాంటప్పుడు కాంగ్రెస్ 181 నుంచి 200 వరకు స్థానాలను కోరడం వాస్తవానికి మించిన అత్యాశే అవుతుందన్న విమర్శ వస్తోంది. అయితే అప్పటి నుంచి రాజకీయ పరిస్థితుల్లో అనేక మార్పులు వచ్చాయని కాంగ్రెస్ చెప్పడంలో కూడా కొంత వాస్తవం ఉంది.దేశంలోని యువత సమస్యలపై, ఎన్నికల ప్రజాస్వామ్యంపై తాము నిర్వహిస్తున్న ఆందోళనలే తమకు ప్రజల్లో పాప్యులారిటీని తెస్తోందని కాంగ్రెస్ విశ్వసిస్తోంది. బిజెపికి వ్యతిరేకంగా ప్రతిపక్ష కూటమిని బలహీనపర్చకుండా, తమకంటే బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలతో సీట్ల పంపకాల విషయంలో తమకు అనుకూలమైన ఒప్పందాన్ని ఎలా కుదుర్చుకోవాలన్నది కాంగ్రెస్ ఎదుర్కొంటున్న తాజా సమస్య. హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో గతంలో కాంగ్రెస్‌కు బలమైన పట్టు ఉన్న రాష్ట్రాల్లో తిరిగి తన బలాన్ని పెంచుకోవడానికి కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నాలు ప్రతిపక్ష ఐక్యతకు ఆటంకం కలిగిస్తున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. బిజెపిపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతున్నప్పటికీ భారత రాజకీయ వ్యవస్థలో బిజెపి ఇప్పటికీ బలమైన ఆధిపత్య స్థానంలో ఉంది. బిజెపిని ఎదుర్కోవడానికి బలమైన కూటమి తప్పనిసరి. అలాగే ప్రజలను ఆకట్టుకునే ఒకే ఒక్క ఉమ్మడి సందేశంతో ముందుకు వెళ్లడం తప్ప మరోమార్గం లేదని ప్రతిపక్ష పార్టీలు అంగీకరిస్తున్నాయి.గతంలో బీహార్‌లో జెడియూ బిజెపి కూటమిపై ప్రజల్లో ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత ప్రయోజనాన్ని మహాగఠ్‌బంధన్ పూర్తిగా పొందలేకపోయింది. ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీలకు మద్దతుగా ఉన్న వివిధ సామాజిక వర్గాల పూర్తి మద్దతును మహాగఠ్ బంధన్ తనవైపు తిప్పుకోలేకపోయింది.అలాగే సీట్ల పంపకం విషయంలో కాంగ్రెస్ చాలా ఆలస్యం చేసింది. తమిళనాడులో డిఎంకె నుంచి ఎక్కువ సీట్లు కావాలని కాంగ్రెస్ పట్టుపట్టడంతో కూటమి ఒప్పందం ఆలస్యమైంది. పార్టీలోని అంతర్గత విభేదాల వల్ల ఆశించిన స్థాయిలో ప్రచారం జరగలేదు. ఫలితంగా కూటమిలోని ఇతర పార్టీలతో పోలిస్తే కాంగ్రెస్ తాను పోటీ చేసిన స్థానాల్లో అత్యల్ప ఓటు శాతాన్ని సాధించింది. తమిళనాడులో ఎక్కువ సీట్ల కోసం పట్టుబట్టినట్టు ఉత్తరప్రదేశ్‌లో పట్టింపులకు పోకుండా కూటమి ఐక్యతను నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కు అవసరం. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా బలమైన సమర్థవంతమైన పార్టీ సంస్థాగత నిర్మాణం కాంగ్రెస్‌కు లేకపోవడం సమస్యగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో గత ఎన్నికల బలాబలాలను దృష్టిలో పెట్టుకుని వాస్తవ పరిస్థితుల ఆధారంగా సీట్లను కోరాలని ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలు అభిప్రాయపడుతున్నాయి. సమాజ్‌వాదీ పార్టీ ఇప్పటికీ అత్యంత బలమైన ప్రతిపక్ష పార్టీగా కొనసాగుతోంది. వెనుకబడిన తరగతులు, దళితులు, మైనార్టీలను కలుపుకుని ఒక కొత్త సామాజిక కూటమిని ఏర్పాటు చేయడంలో ఆ పార్టీ గట్టిగా కృషి చేసింది. సుమారు 100 స్థానాలను లక్ష్యంగా చేసుకుని వ్యూహాత్మకంగా పోటీ చేయడం మరింత వాస్తవికమైన ఆలోచన అవుతుంది. మరోవైపు ప్రతిపక్ష కూటమి ఎఐఎంఐఎం పార్టీ ఎన్నికల్లో పోటీకి రంగంలోకి దిగుతుండడం కొసమెరుపు. ఈ నేపథ్యంలో కూటమి సమష్టిగా లేకుంటే ఓట్లు చీలిపోతాయన్న వాదన వినిపిస్తోంది.

బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం..

ఆగ్నేయ, ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం గత ఆరు గంటల్లో గంటకు 17 కి.మీ. వేగంతో కదులుతోంది. ప్రస్తుతం చెన్నైకి 650 కి.మీ., విశాఖపట్నానికి 730 కి.మీ., గోపాల్‌పూర్‌కు 850 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది.ఈ తీవ్ర వాయుగుండం సోమవారం సాయంత్రానికి తుపానుగా, మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉంది. శుక్రవారం మధ్యాహ్నానికి అతి

ఏకగ్రీవాల పేరుతో బెదిరింపులా...

విజయవాడ, ఏపీలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాగా, ఏకగ్రీవ పంచాయతీలకు జనాభా ఆధారంగా రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొన్ని చోట్ల టీడీపీ, వైసీపీ నేతలు పరస్పర అవగాహనతో పంచాయతీలను పంచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొన్ని గ్రామాల్లో ఏకగ్రీవాల పేరుతో వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. బెదిరింపులు, బలవంతపు ఏకగ్రీవాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎన్నికల సంఘం హెచ్చరించిందిఏపీలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయింది. తొలి దశ ఎన్నికల నోటిఫికేషన్ కూడా వచ్చేసింది. ఈ నెలలోనే పోలింగ్ జరుగుతుంది. అయితే.. చాలా మటుకు ఏకగ్రీవాలు చేసుకోవాలని టీడీపీ అధినేత చంద్రబాబు స్వయంగా సూచించారు. దీనికి ప్రధాన కారణం.. ఏకగ్రీవాలు అయ్యే పంచాయతీలకు ప్రభుత్వాలు ప్రోత్సహకాలు ఇస్తామని ప్రకటించడమే. గ్రామ జనాభా ఆధారంగా ఏకగ్రీవమయ్యే పంచాయతీలకు రూ. 15 లక్షల నుండి రూ. 50 లక్షల వరకు నజరానా అందజేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. 10 వేలకు పైబడి జనాభా ఉన్న పంచాయతీలు ఏకగ్రీతమైతే అత్యధికంగా రూ. 50 లక్షల వరకు ప్రోత్సాహకం లభి స్తుంది. ఈ నిధులను కేవలం గ్రామాభివృద్ధి, ప్రజోపయోగ పనులకే ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీంతో ఏకగ్రీవా లను ప్రోత్సహిస్తున్న విధానాన్ని ప్రభుత్వమే స్పష్టం చేసింది. అయితే.. క్షేత్రస్థాయిలో మాత్రం ఈ విధానాన్ని కొందరు టీడీపీ నేతలు దారి తప్పిస్తున్నారన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఏకగ్రీవాల మాటున వైసీపీ నేతలతో కలిసిపోయి.. కొన్ని గ్రామాలను టీడీపీ, మరికొన్నింటిని వైసీపీ నేతలు దక్కించకుంటున్నారు వాస్తవానికి ఇలా ప్రత్యర్థులతో చేతులు కలిపి ఏకగ్రీవాలు చేసుకోవాలని చంద్రబాబు కూడా ఎక్కడా చెప్పలేదు. కానీ.. కొందరు నాయకులు అత్యుత్సాహానికి పోతున్నారు. మరికొన్ని చోట్ల వైసీపీ నేతలకు పరోక్షంగా మద్దతు ప్రకటించారు. ఈ పరిణామాలు కూటమిలోనే చర్చకు దారితీశాయి. అసలు ఇలా ఎందుకు చేస్తున్నారన్నది ప్రశ్న. వైసీపీ, టీడీపీలలో కొన్ని కుటుంబాలకు చెందిన నాయకులు ఉన్నారు. వీరంతా గ్రామాలను పంచుకుంటున్న తీరు పార్టీలో చర్చకు వచ్చింది. మరోవైపు ఏకగ్రీవాల పేరుతో వేలం పాటలు నిర్వహిస్తున్నారు. ఇక, ఏకగ్రీవాల పేరుతో అభ్యర్థులను బెదిరించినా, బలవంతపెట్టినా లేదా అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్ర ఎన్నికల కమిషన్ హెచ్చరించింది. బెదిరింపులు ఉన్నట్లు అభ్యర్థులు భావిస్తే, వారు ఎస్పీకి విజ్ఞప్తి చేసి నామినేషన్ల సమయంలో ప్రత్యేక ఎస్కార్ట్, భద్రత పొందవచ్చని ఎస్ఈసీ స్పష్టం చేశారు. ఏకగ్రీవ ప్రక్రియ పూర్తిగా స్వచ్ఛందంగా, పారదర్శకంగా జరగాలని పేర్కొన్నారు. కానీ, దీనికిభిన్నంగా కొందరు ఎమ్మెల్యేలు దగ్గర ఉండి మరీ.. ఇలా చేయడం అందరినీ విస్మయానికి గురి చేస్తోంది.

సోనియా గాంధీ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అమరీందర్ సింగ్

న్యూఢిల్లీ, సోనియా గాంధీ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అమరీందర్ సింగ్ కాంగ్రెస్‌లోకి తిరిగి చేరే అవకాశం ఉందనే ఊహాగానాల వస్తున్నాయి. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నాయకుడు అమరీందర్ సింగ్ సోమవారం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' అధికారిక ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సింగ్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో సహా పలువురు ఇండియా బ్లాక్ నాయకులతో పాటు ముందు వరుసలో కూర్చున్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు పంజాబ్ ముఖ్యమంత్రి పదవి నుంచి తనను తొలగించి, ఆయన స్థానంలో చరణ్‌జిత్ సింగ్ చన్నీని నియమించిన తర్వాత, ఆయన ఐదేళ్ల క్రితం కాంగ్రెస్‌కు వీడారు. సింగ్ 2022 సెప్టెంబర్ 19న న్యూఢిల్లీలోని బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో అధికారికంగా ఆ పార్టీలో చేరారు. సింగ్ బీజేపీతో అసంతృప్తిగా ఉన్నారని, ఇది ఆయన కాంగ్రెస్‌లోకి తిరిగి వచ్చే అవకాశం ఉందనే ఊహాగానాలకు ఆజ్యం పోస్తోందని భావిస్తున్నారు. అయితే, మాజీ ముఖ్యమంత్రి అటువంటి వార్తలను ఖచ్చితంగా ఖండించారు. ఆయన గాంధీ కుటుంబంతో కూడా సన్నిహిత సంబంధాన్ని పంచుకుంటారు, ఎందుకంటే ఆయన యవ్వనంలో రాజీవ్ గాంధీకి పాత స్నేహితుడిగా ప్రసిద్ధి చెందారు.

ఇది ఒక సామాజిక కార్యక్రమం: అమరీందర్ సింగ్

సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' ఆవిష్కరణ కార్యక్రమానికి తాను హాజరు కావడం పూర్తిగా సామాజిక ప్రయోజనమేనని, గాంధీ కుటుంబంతో తనకు సన్నిహిత బంధం ఉందని సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేకరులతో మాట్లాడుతూ, సామాజిక సంబంధాలకు రాజకీయ అనుబంధాలు అడ్డురాకూడదని, గతంలో సోనియా గాంధీ తన మూడు పుస్తకావిష్కరణ కార్యక్రమాలకు హాజరయ్యారని సింగ్ గుర్తుచేసుకున్నారు. "మేము ఒక సామాజిక కార్యక్రమం కోసం ఇక్కడికి వచ్చాము. ఇందులో రాజకీయ అంశాలు ఎలా వస్తాయి? ఇది ఒక సామాజిక కార్యక్రమం. ఉదాహరణకు, నేను నా పుస్తకాలను ఆవిష్కరించినప్పుడు, సోనియాజీ మూడు కార్యక్రమాలకు హాజరయ్యారు... అనేక ఇతర దేశాలలో, ప్రజలు వారి రాజకీయ అనుబంధాలతో సంబంధం లేకుండా సామాజికంగా కలుసుకుంటారు..." అని ఆయన అన్నారు. కాంగ్రెస్‌లో తిరిగి చేరే అవకాశం గురించి అడిగినప్పుడు, ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత దానిని మార్చుకోవడంలో తనకు నమ్మకం లేదని ఆ బీజేపీ నాయకుడు అన్నారు. గాంధీ కుటుంబంతో తన సంబంధాలు కేవలం సామాజికంగానే ఉన్నాయని, పార్టీలోకి తిరిగి రావాలని తనను ఎవరూ



సంప్రదించలేదని కూడా ఆయన స్పష్టం చేశారు.

సోనియా గాంధీ కుటుంబంతో నాకు ఎన్నో ఏళ్లుగా పరిచయం

"...ఒకసారి మీరు ఒక నిర్ణయం తీసుకున్న తర్వాత, వెళ్లి ఫిర్యాదులు చేయడం సరికాదు. నాకు అటువంటి పద్ధతులు నచ్చవు. ఇక నా విషయానికొస్తే, నేను కేవలం ఒక సామాజిక కార్యక్రమం కోసం మాత్రమే ఇక్కడికి వచ్చాను. ఈ కుటుంబంతో నాకు ఎన్నో ఏళ్లుగా పరిచయం ఉంది. మా మధ్య చాలా సన్నిహిత అనుబంధం ఉంది... నేను వారి పక్షాన చేరాలా వద్దా అని ఎవరూ నన్ను అడగలేదు. వారితో నాకున్న సంబంధం కేవలం సామాజికమైనది మాత్రమే. వారు నన్ను తమతో చేరమని ఎప్పుడూ కోరలేదు, అలా చేరవద్దని కూడా ఎప్పుడూ చెప్పలేదు..." కెప్టెన్ అమరీందర్ సింగ్ గురించి రాహుల్ గాంధీ ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో భాగంగా ప్రసంగిస్తూ, రాహుల్ గాంధీ, అమరీందర్ సింగ్‌కు గాంధీ కుటుంబంతో ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తన తండ్రి రాజీవ్ గాంధీ, అమరీందర్ సింగ్‌తో ఫోన్‌లో మాట్లాడుతున్న సమయంలో, తన తల్లి సోనియా గాంధీతో తనకు జరిగిన ఒక వాదనకు సంబంధించిన సంఘటనను ఆయన వివరించారు. "ఇక్కడ అమరీందర్ సింగ్ జీ ఉన్నారు. నేను చెప్పేది మీరు నమ్మకపోవచ్చు, కానీ మా తల్లిదండ్రులు (రాజీవ్ గాంధీ మరియు సోనియా గాంధీ) గొడవ పడటం మేము కేవలం ఒక్కసారి మాత్రమే చూశాం. విచిత్రమేమిటంటే, ఆ సమయంలో నా తండ్రి అమరీందర్ సింగ్ జీతో ఫోన్‌లో మాట్లాడుతున్నారు. వారు గొడవ పడటం మేము చూసిన ఏకైక సందర్భం అదే. నాన్న అమరీందర్ సింగ్‌తో మాట్లాడుతుండగా, అమ్మ ఏదో చెప్పాలని ప్రయత్నించారు; ఆమె మూడు నాలుగు సార్లు అదే విషయాన్ని చెప్పడంతో నాన్నకు కోపం వచ్చింది, అలా వారి మధ్య గొడవ జరిగింది" అని ఆ కార్యక్రమంలో రాహుల్ గాంధీ గుర్తుచేసుకున్నారు.

అందుబాటులోకి ఎలక్ట్రిక్ మెట్రో బస్సులు

విశాఖపట్టణం,విశాఖపట్నం సిటీలో 30 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభమయ్యాయి. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ఎలక్ట్రిక్ మెట్రో బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. మొదటి విడతలో భాగంగా గాజువాక ఆర్టీసీ డిపోలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శివప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కలిసి ఈ అత్యాధునిక ఈవీ బస్సులకు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఎలాంటి కాలుష్యం లేకుండా కూల్‌గా ఉండే ఈ ఎలక్ట్రిక్ బస్సుల్లోనూ మహిళలు ఉచితంగా ప్రయాణించ వచ్చు.విశాఖ సిటీలో ప్రజా రవాణా వ్యవస్థ కొత్త పుంతలు తొక్కుతోంది. కాలుష్యానికి చెక్ పెడుతూ, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం విశాఖ సిటీలో కొత్తగా 30 ఎలక్ట్రిక్ మెట్రో బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. మొదటి విడతలో భాగంగా గాజువాక ఆర్టీసీ డిపోలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శివప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కలిసి ఈ అత్యాధునిక ఈవీ బస్సులకు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.ఎలాంటి కాలుష్యం లేకుండా కూల్‌గా ఉండే ఈ ఎలక్ట్రిక్ బస్సుల్లోనూ మహిళలు ఉచితంగా ప్రయాణించ వచ్చు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం కింద మహిళలకు ఈ బస్సుల్లో కూడా ఉచిత ప్రయాణ సదుపాయం వర్తిస్తుందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలియజేశారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్లుగా ఈ ఆధునికీకరణ చేపట్టినట్టు ఆయన తెలిపారు.ఈ ఎలక్ట్రిక్ బస్సుల్లో ప్రయాణికుల భద్రతకు, సౌకర్యాలకు పెద్ద పీట వేశామని ఆర్టీసీ జేఎండీ శివప్రసాద్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంధన ఖర్చుల తగ్గింపుతో పాటు పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని, రాబోయే రోజుల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అధునాతన ఫీచర్లతో కూడిన ఈవీ బస్సులను విశాఖకు తీసుకువస్తామని ఆయన తెలిపారు.ప్రస్తుతం 30 బస్సులను లాంఛ్ చేశారు. వీటిని గాజువాక డిపో నుంచి ప్రారంభించిన నేపథ్యంలో... సిటీలోని అత్యంత రద్దీ, ప్రధాన మార్గాల్లో వీటిని నడిపే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా గాజువాక నుంచి ఎన్ఏడీ, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా ఐటీ హబ్ ఉన్న మధురవాడ, రుషికొండ ప్రాంతాలకు నడిపే ఛాన్స్ ఉంది. ఈ మార్గాల్లో నడిపితే ఐటీ ఉద్యోగులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.అలాగే విశాఖ పట్నం అందాలను ఆస్వాదించే పర్యాటకుల కోసం పాత పోస్టాఫీసు, కాంప్లెక్స్ నుంచి ఆర్కే బీచ్, భీమిలి తీరప్రాంత మార్గంలో కొన్ని బస్సులను కేటాయించవచ్చు.ఇక గాజువాక నుంచి పెందుర్తికి, అలాగే కూర్మన్నపాలెం లేదా అనకాపల్లి నుంచి విశాఖ రైల్వే స్టేషన్ లేదా కాంప్లెక్స్‌కు ఈ మెట్రో సర్వీసులను నడిపే అవకాశం ఎక్కువగా ఉంది.

తమ్ముళ్లలో నైరాశ్యం...

తిరుపతి, ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత టీడీపీ కార్యకర్తల్లో మునుపటి ఉత్సాహం కనిపించడం లేదు. ఈ ఎన్నికలపై టీడీపీ క్యాడర్, నేతలు చాలా ఆశలు పెట్టుకున్నారు. తాము ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో పడిన కష్టానికి, శ్రమకు ఫలితం లభిస్తుందని ఎక్కువ మంది ఆశించారు. కానీ అనేక కారణాలతో కొందరికే ఈ అవకాశం దక్కింది. కూటమిలో ఉండటం వల్ల మిత్ర పక్షాలకు కేటాయింపుతో పాటు కొన్ని చోట్ల సామాజికవర్గాల సమీకరణాల నేపథ్యంలో కష్టపడిన వారికి పదవులు లభించలేదు. కూటమిలో పోటీ చేసి విజయం సాధిద్దామని భావించిన వారికి నిరాశ ఎదురయింది. దీంతో తాము కష్టపడినా పార్టీలో ఇక ఎప్పటికీ గుర్తింపు రాదన్న నైరాశ్యం ఎక్కువ మందిలో కనిపిస్తుంది. గత ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ప్రాణాలకు తెగించి పోరాడిన తమకు కనీస గుర్తింపు లభించలేదన్న ఆవేదన వారిలో ?న్నట్లు అనేక నియోజకవర్గాల్లో కనిపిస్తుంది.మ్యాప్‌లు చూడండికొంత ఉత్సాహం కనిపించినా... రాష్ట్రవ్యాప్తంగా కూటమి సాధించిన భారీ విజయం శ్రేణుల్లో కొంత ఉత్సాహాన్ని నింపగా, మరోవైపు సీట్ల సర్దుబాటు, రెబల్స్‌పై వేటు వంటి అంశాల్లో కొంత అసంతృప్తి వ్యక్తమవుతోంది. అలాగే మంత్రులు, స్థానిక నేతలు, ఎమ్మెల్యేలే కారణమని కొందరు భావిస్తూ వారిని వ్యతిరేకిస్తూ సామాజికమాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వని నేతల పేర్లను నేరుగా పార్టీ నాయకత్వానికే తెలియజేస్తున్నామని వారు చెబుతున్నారు. మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి 58.9 శాతం ఓట్లతో ఘనవిజయం సాధించింది.గతంలో వైఎస్సార్సీపీకి బలమైన పట్టు ఉన్న రాయలసీమలోని చిత్తూరు, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాల్లో టీడీపీ క్షేత్రస్థాయిలో తన బలాన్ని గణనీయంగా పెంచుకుంది. అయినా అప్పటికప్పుడు పార్టీలోకి వచ్చిన వారికి కండువా కప్పి వారికి సీట్లు కేటాయించడాన్ని కొందరు తప్పుపడుతున్నారు. అదేమంటే సామాజిక కోణమని, ఆర్థికంగా బలవంతులని చెప్పి తమను నచ్చ చెప్పే ప్రయత్నం చేస్తున్నారని, ఇక జెండా మోసి తమ భుజాల బరువు ఎందుకని కొందరయితే నేరుగా తాము పార్టీకి రాజీనామాలు చేస్తున్నట్లు నెట్టింట పోస్టులు పెడుతున్నారు.. పొత్తులో భాగంగా టీడీపీకి బలమైన పట్టు ఉన్న కొన్ని స్థానాలను జనసేన, బీజేపీలకు కేటాయించడం స్థానిక క్యాడర్‌లో అసంతృప్తికి కారణమైంది. కనీసం 27 జెడ్పీటీసీ స్థానాల్లో క్రాస్ ఓటింగ్, రెబల్ అభ్యర్థులు మరియు టికెట్ల కేటాయింపు విభేదాలు కూటమిపై ప్రభావం చూపాయి. పార్టీ ఆదేశాలను ధిక్కరించి పోటీ చేసిన 11 మందికి పైగా రెబల్ నేతలను అధిష్టానం సస్పెండ్ చేసింది. అధికారంలోకి వచ్చాక కష్టపడిన కార్యకర్తలకు పదవులు దక్కడం లేదని, గంగాధర నెల్లూరు వంటి నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేల ఏకపక్ష నిర్ణయాల వల్లే ఓటమి ఎదురైందని క్యాడర్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఓటమి పాలైన చోట్ల లోపాలను సరిదిద్దుకుంటామని చంద్రబాబు స్పష్టం చేయగా, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన నేతలపై కఠిన చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు.మొత్తంమీద, ఎన్నికల ఫలితాలు పార్టీ శ్రేణుల్లో అధికారం పట్ల ఆత్మవిశ్వాసాన్ని పెంచినప్పటికీ, పొత్తు ధర్మం పేరుతో స్థానిక స్థాయిలో అవకాశాలు కోల్పోతున్నామనే భావన కొంతమంది నేతలు, కార్యకర్తల్లో అసంతృప్తికి కారణమవుతోంది.

చందాపూర్‌లో అర్ధరాత్రి భారీ లారీ బోల్తా...

మెదక్ ,తొగుట మండలం చందాపూర్ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి లారీ అదుపుతప్పి రోడ్డు పక్కకు బోల్తా పడింది. డ్రైవర్ సురక్షితంగా బయటపడగా, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. ప్రధాన రహదారిపై టోల్ ఫీజు తప్పించుకునేందుకు కొందరు డ్రైవర్లు తొగుట మీదుగా గజ్వేల్ వైపు వెళ్లే అంతర్గత రహదారిని ఎంచుకుంటున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఇరుకైన రోడ్డు, మలుపులు ఎక్కువగా ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదే మార్గంలో గతంలోనూ పలు ప్రమాదాలు జరిగాయని, భారీ లారీలు, టిప్పర్లు అతివేగంగా వెళ్లడంతో చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్డు దాటేందుకు భయపడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాల వేగాన్ని నియంత్రించాలని, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నారు.

రేషన్ షాపులు ఇద్దరివి.. పంపిణీ చేసేది ఒక్కరే!



గోపాలపేట: వనపర్తి జిల్లా గోపాలపేట మండలం కేంద్రంలోని ఒక గ్రామంలో ఏళ్ల తరబడి మరొక వ్యక్తి ద్వారా షాపులను నిర్వహించడం వెనుక అధికారుల అనుమతి ఉందా? లేదా? అన్నది ఇప్పుడు తేలాల్సి ఉంది. ప్రజలకు నిత్యావసరమైన రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిన బాధ్యత రేషన్ డీలర్లది. అయితే ఏడుట్ల గ్రామంలో మాత్రం ఇద్దరు రేషన్ డీలర్లు ఉండగా, వారి స్థానంలో ఏళ్ల తరబడి ఒకే ప్రైవేటు వ్యక్తి కూలీ తీసుకుంటూ రెండు షాపుల ద్వారా బియ్యం పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రజా పంపిణీ వ్యవస్థలో నిబంధనలు వక్రనపెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారా? ఇద్దరు డీలర్లు తమ బాధ్యతలను మరొకరికి అప్పగించడం ఎంతవరకు సమంజసం? ఒకే వ్యక్తి రెండు రేషన్ షాపులను ఎలా నిర్వహిస్తూ లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు? అనే ప్రశ్నలు గ్రామస్తుల నుంచి వ్యక్తమవుతున్నాయి.ఏడుట్ల గ్రామంలోని రేషన్ షాప్ నంబర్ 425015 డీలర్ శమంతకమ్మ, షాప్ నంబర్ 425014 డీలర్ భారతమ్మలు కొన్ని సంవత్సరాలుగా అనారోగ్య కారణాలతో స్వయంగా బియ్యం పంపిణీ చేయకుండా రాములు అనే వ్యక్తికి కూలీ చెల్లిస్తూ పంపిణీ చేయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై పలువురు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు. సోమవారం డీఎస్ఓ ఆంజనేయులు, డీటీలు పరమేష్, ప్రసాద్, విష్ణు, ఆర్ఐ ప్రసన్న, జీపీఓ సురేష్ తదితరులు రెండు రేషన్ షాపులను తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా ఈ నెలలో 15 రోజులు గడిచినా భారతమ్మ రేషన్ షాపులో లబ్ధిదారులకు బియ్యం ఎందుకు పంపిణీ చేయలేదని డీఎస్ఓ ఆంజనేయులు ఫోన్‌లో భారతమ్మను ప్రశ్నించారు.దీనికి ఆమె నుంచి సరైన సమాధానం రాకపోవడంతో స్థానిక తహసీల్దార్ తిలక్‌రెడ్డిని సంప్రదించారు. భారతమ్మ ఆరు నెలల సెలవు కోరుతూ లేఖ ఇచ్చారని తహసీల్దార్ వివరించారు. అయితే షాపు మాత్రం తెరిచి ఉండటంపై డీఎస్ఓ ప్రశ్నించారు. సెలవు పెట్టినప్పుడు షాపు నిర్వహణకు ప్రత్యామ్నాయంగా నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత లేదా? అని అధికారులను ప్రశ్నించారు.భారతమ్మ అందుబాటులోకి రాకపోవడంతో ఆమెకు సంబంధించిన రేషన్ షాపును అధికారులు సీజ్ చేశారు. ఈపాస్ (ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్) యంత్రాన్ని డీఎస్ఓ తన వెంట తీసుకెళ్లారు. షాపులో సుమారు 320 బియ్యం బస్తాలు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం.ఈపాస్ యంత్రంలోని నిల్వల వివరాలు, రికార్డుల్లోని స్టాక్, భౌతికంగా షాపులో ఉన్న బియ్యం నిల్వలను సరిపోల్చి పరిశీలిస్తామని, తేడాలు గుర్తిస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించినట్లు తెలిసింది.తనిఖీల సందర్భంగా ఇద్దరు డీలర్లు శమంతకమ్మ, భారతమ్మలు తమకు కొంతకాలంగా అనారోగ్య సమస్యలు ఉన్నాయని, అందువల్ల తాము స్వయంగా అందుబాటులో ఉండి ఈపాస్ యంత్రంపై వేలిముద్రలు వేసి, రాములు అనే వ్యక్తికి సుమారు రూ.3,500 కూలీ చెల్లిస్తూ బియ్యం పంపిణీ చేయిస్తున్నామని వివరణ ఇచ్చినట్లు తెలిసింది. అయితే డీలర్లకు అనారోగ్య సమస్యలు ఉంటే తగిన వైద్య ధ్రువీకరణ పత్రాలతో ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి, నిబంధనల ప్రకారం సెలవు లేదా ప్రత్యామ్నాయ నిర్వహణకు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఏళ్ల తరబడి మరొక వ్యక్తి ద్వారా షాపులను నిర్వహించడం వెనుక అధికారుల అనుమతి ఉందా? లేదా? అన్నది ఇప్పుడు తేలాల్సి ఉంది.

స్టాక్ బోర్డు ఎందుకు పెట్టలేదు..? డీలర్లను ప్రశ్నించిన అధికారులు

తనిఖీల్లో మరో లోపం బయటపడింది. రేషన్ షాపులో ఎప్పటికప్పుడు సరుకు నిల్వల వివరాలను బోర్డు పై రాసి ప్రజలకు కనిపించేలా పెట్టాలన్న నిబంధన ఉన్నా, ఏడుట్లలోని రెండు షాపుల్లోనూ స్టాక్ బోర్డులో వివరాలు కనిపించలేదు.ఈ నెలలో ఎంత సరుకు వచ్చింది, ఎంత పంపిణీ చేశారు, ఇంకా ఎంత నిల్వ ఉందో ఎక్కడా రాసి లేదు. దీనిపై జిల్లా పౌర సరఫరాల అధికారి డీలర్లను ప్రశ్నించారు.ప్రతిరోజూ స్టాక్ వివరాలు బోర్డు పై ఎందుకు రాయడం లేదని ప్రశ్నించారు.

రెండు షాపులు.. ఒకే వ్యక్తి.. నిర్వహణ ఎలా సాధ్యం?

గ్రామస్తులు ప్రధానంగా లేవనెత్తుతున్న ప్రశ్న ఇదే. ఒకే నెలలో రెండు వేర్వేరు రేషన్ షాపులకు సంబంధించిన లబ్ధిదారుల సంఖ్య, సరుకుల నిల్వలు, పంపిణీ తేదీలు, ఈపాస్ లావాదేవీలు, వేలిముద్రల నమోదు వంటి వ్యవహారాలను ఒకే వ్యక్తి ఎలా నిర్వహిస్తున్నారు? ఇద్దరు డీలర్లు ఉన్నప్పుడు వారి బాధ్యతలను మరొక వ్యక్తి చేపట్టేందుకు ఏమైనా అధికారిక అనుమతులు ఉన్నాయా? ఒకవేళ ఆ వ్యక్తి ద్వారా పంపిణీలో ఏదైనా అవకతవకలు జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు? డీలర్లా? పంపిణీ చేస్తున్న వ్యక్తా? లేక పర్యవేక్షించాల్సిన అధికారులా? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా భారతమ్మ షాపులో నెలలో 15 రోజులు దాటినా బియ్యం పంపిణీ ప్రారంభం కాకపోవడం లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ బియ్యంపై ఆధారపడే పేద కుటుంబాలకు సమయానికి సరుకులు అందించాల్సిన బాధ్యతను విస్మరించడం ఎంతవరకు సమంజసమని నిలదీస్తున్నారు.

పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్

డీలర్లకు నిజంగానే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉంటే వారి స్థానంలో నిబంధనల ప్రకారం ప్రత్యామ్నాయ డీలర్లను లేదా తాత్కాలిక నిర్వహణ ఏర్పాట్లను చేయాల్సి ఉంటుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. గ్రామంలో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు ఉన్నప్పటికీ, డీలర్లు తమ బాధ్యతలను స్వయంగా నిర్వహించకుండా మరొక వ్యక్తికి అప్పగించడం వెనుక ఉన్న కారణాలపై విచారణ జరపాలని కోరుతున్నారు. రెండు షాపులకు సంబంధించిన గత కొన్నేళ్ల పంపిణీ వివరాలు, ఈపాస్ లావాదేవీలు, స్టాక్ రిజిస్టర్లు, కేటాయింపులు, లబ్ధిదారులకు సరుకులు అందించిన తేదీలు, సెలవుల అనుమతులు, ప్రత్యామ్నాయ నిర్వహణకు సంబంధించిన ఉత్తర్వులను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.మొత్తానికి ఏడుట్ల గ్రామంలో ఇద్దరు డీలర్లకు సంబంధించిన రెండు రేషన్ షాపుల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఒక ప్రైవేటు వ్యక్తి చేతిలో రెండు షాపుల పంపిణీ వ్యవహారం ఏళ్ల తరబడి ఎలా కొనసాగింది? అధికారులకు ఈ విషయం ముందే తెలుసా? అనుమతులు లేకుండానే పంపిణీ జరిగిందా? భారతమ్మ షాపులోని 320 బస్తాల నిల్వలు రికార్డులకు సరిపోతాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

80 మంది ఇంచార్జులపై జగన్ వేటు !?

కడప, ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత ప్రక్షాళన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. రాష్ట్రంలోని సుమారు 80 నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌ల పనితీరు ఆశించిన స్థాయిలో లేదంటూ అధిష్టానానికి నివేదికలు అందాయి. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం పార్టీ కీలక నేతలతో అత్యవసరంగా సమావేశం కానున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను నడిపించడంలోనూ, కూటమి ప్రభుత్వంపై పోరాటాలు చేయడంలోనూ పలువురు ఇన్‌ఛార్జ్‌లు పూర్తిగా నిస్తేజంగా వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాలు పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.పనితీరు సరిగా లేని వారిని పక్కన పెట్టి, వారి స్థానంలో కొత్త ఇన్‌ఛార్జ్‌లను నియమించే అంశంపై భేటీలో కీలక చర్చ జరిగే అవకాశం ఉంది.అయితే, ఇన్‌ఛార్జ్‌ల మార్పు అనేది పైకి కనిపించినంత సులభం కాదని రాజకీయ విశ్లేషకులు , పార్టీ అంతర్గత వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రస్తుత ప్రతిపక్ష పరిస్థితుల్లో నియోజకవర్గ బాధ్యతలు తీ

బీజేపీ మాధవ్ కి మరో పరీక్ష

అమరావతి,ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఏడాదిన్నర క్రితం నియమితులయిన పీవీఎన్ మాధవ్ తనదైన దూకుడుతో ఏపీలో కమలం పార్టీని పరుగులు పెట్టిస్తారు అని అంతా ఆశించారు. స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ఆయన పదవిలో ఉండగానే జరిగాయి. ఇక దీని కంటే ముందు నామినేటెడ్ పదవుల పందేరం జరిగింది. అయితే మాధవ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా నాయకులు అంతా కోరినది ఒక్కటే. బీజేపీకి కూటమిలో తగిన వాటా ఉండేలా చూడాలని మరిన్ని నామినేటెడ్ పదవులు దక్కేలా చర్యలు తీసుకోవాలని. అంతే కాదు స్థానిక సంస్థల ఎన్నికలలో సైతం కార్యకర్తలను ఎక్కువ సీట్లు లభించేలా చూడాలని. అయితే నామినేటెడ్ పదవుల విషయంలో మాధవ్ ప్రెసిడెంట్ అయ్యాక కూడా పెద్దగా లభించలేదని కమలం శిబిరంలో అసంతృప్తి అలాగే కొనసాగింది.

స్థానిక పోరులోనూ :

ఇక స్థానిక సంస్థల ఎన్నికలలోనూ బీజేపీకి అనుకున్న స్థాయిలో సీట్లు దక్కలేదన్న భాధ కూడా ఉంది. ఏపీలో మేయర్ పదవులు 17 ఉంటే బీజేపీకి రెండు ఇచ్చారు. 28 జెడ్పీ చైర్మన్లు ఉంటే ఒక్కటి ఇస్తారని అంటున్నారు. ఇక భీమవరం లాంటి చోట కూడా బీజేపీని చిన్న చూపు చూస్తున్నారు అని సాక్షాత్తు ఆ పార్టీ కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ఆవేదన వ్యక్తం చేసిన సందర్భాన్ని కూడా అంతా చూశారు. ఇక విశాఖ విషయానికి వస్తే కార్పోరేషన్ లో మేయర్ పదవినే బీజేపీ గట్టిగా కోరుకుంది. కానీ టీడీపీ ఆ పదవి తీసుకుంది. 120 దాకా ఉన్న డివిజన్లలో ఆరవ వంతుగా 20 సీట్లు అయినా ఇవ్వాలని కోరినా 11 మాత్రమే ఇచ్చారు. ఇపుడు డిప్యూటీ మేయర్ పదవి అయినా బీజేపీకి ఇవ్వాలని స్థానిక నేతలు పట్టు బడుతున్నారు.

బలమున్న చోటు :

ఈ డిమాండ్ ఎందుకంటే మొదటి నుంచి బీజేపీకి రాజకీయంగా బలం ఉన్న చోటు విశాఖ అని అంటున్నారు. విశాఖ కార్పొరేషన్ అయ్యాక తొలిసారిగా మేయర్ పదవిని అందుకున్నది కూడా బీజేపీనే అని గుర్తు చేస్తున్నారు. అలాంటిది మూడు పార్టీలు కలసి కూటమిగా ఏర్పడిన తరువాత కూడా బీజేపీ విశాఖలో కీలక పదవిలో ఉండకపోతే ఎలా అని కమలనాధులు అంటున్నారు. విశాఖ



ఎంపీ సీటు బీజేపీకి పొత్తులలో ఆనవాయితీగా ఇవ్వడం సహజం అని గుర్తు చేస్తున్నారు. 2024 ఎన్నికల్లో అది కూడా ఇవ్వలేదని అంటున్నారు. అందువల్ల ఈసారి డిప్యూటీ మేయర్ విషయంలో వెనక్కి తగ్గేది లేదని అంటున్నారు.

సాధించాల్సిందేనా :

మేయర్ సీటు ఎటూ దక్కలేదు, డిప్యూటీ మేయర్ అయినా బీజేపీకి సాధించవలసిందే అని మాధవ్ మీద ఒత్తిడి పెరుగుతోంది. ఆయన విశాఖ వాసి కావడంతో మరింతగా ఈ డిమాండ్ ప్రభావం చూపిస్తోంది. ఏపీ ప్రెసిడెంట్ సొంత ప్రాంతంలో బీజేపీకి ఉప మేయర్ కిరీటం అయినా దక్కకపోతే ఎలా అని కూడా బీజేపీ నేతలు అంటున్నారని భోగట్టా. బీజేపీ నుంచి ఉప మేయర్ పదవికి నగర అధ్యక్షుడు పరశురామ రాజు రేసులో ఉన్నారు. ఆయన డిప్యూటీ మేయర్ పదవి కోసమే కార్పోరేటర్ గా పోటీకి దిగారని అంటున్నారు. మరో వైపు చూస్తే జనసేన నుంచి కూడా ఇదే పదవికి గట్టి పోటీ ఉంది. 26 మంది కార్పోరేటర్లు ఉన్న జనసేనకు ఎక్స్ అఫీషియో మెంబర్స్ గా ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. ఈ బలాన్ని చూపిస్తూ ఆ పార్టీ డిమాండ్ చేస్తోంది. మరి ఈ పోటీలో ఉప మేయర్ బీజేపీకి దక్కుతుందా మాధవ్ మాట కూటమిలో నెగ్గించుకుంటారా అన్నదే చర్చగా ఉంది మరి.

గాజా విషయంలో నెతన్యాహు మోసం



వాషింగ్టన్: ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ తన ఆత్మకథలో తీవ్ర ఆరోపణలు చేశారు. గాజా యుద్ధ సమయంలో పౌరుల ప్రాణనష్టాన్ని తగ్గిస్తామని నెతన్యాహు పదేపదే హామీ ఇచ్చి మాట తప్పారని బైడెన్ విమర్శించారు. ఇజ్రాయెల్ దీర్ఘకాలిక ప్రయోజనాల కంటే, తన స్వల్పకాలిక రాజకీయ అవసరాలకే నెతన్యాహు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన దుయ్యబట్టారు. నవంబర్ 17న విడుదల కానున్న తన ఆత్మకథ 'ప్రామిస్ మీ, అమెరికా'లో బైడెన్ ఈ విషయాలను వెల్లడించారు. ఈ పుస్తకంలోని కొన్ని కీలక భాగాలను సీఎన్ఎన్ ప్రచురించింది. అక్టోబర్ 7, 2023న హమాస్ దాడుల తర్వాత ప్రారంభమైన గాజా యుద్ధంలో, పౌరుల ప్రాణనష్టాన్ని తగ్గించాలని తాను నెతన్యాహును పలుమార్లు కోరినట్లు బైడెన్ తెలిపారు. "పౌర మరణాలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చేవారు. కానీ ఆ తర్వాత మరింత మంది పౌరులు ప్రాణాలు కోల్పోయేలా దాడులు జరిగేవి. నిలబెట్టుకోలేని హామీలు ఇవ్వడంలో నెతన్యాహుకు ఎలాంటి సంకోచం లేదు," అని బైడెన్ తన పుస్తకంలో రాశారు. హమాస్ దాడుల తర్వాత ఇజ్రాయెల్‌కు అండగా నిలిచినందుకు తాను ఎన్నటికీ చింతించనని బైడెన్ స్పష్టం చేశారు. అయితే, ఆ యుద్ధంలో అపారమైన సంఖ్యలో అమాయక పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. ఒక రాజనీతిజ్ఞుడిలా ఆలోచించడంలో నెతన్యాహు విఫలమయ్యారని, ఆయన తీరు కొన్నిసార్లు డొనాల్డ్ ట్రంప్‌ను గుర్తుకు తెచ్చేదని బైడెన్ వ్యాఖ్యానించారు. కాగా, ఈ ఆరోపణలపై నెతన్యాహు కార్యాలయం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

విధుల్లో నిర్లక్ష్యం..

క్రమశిక్షణ ఉల్లంఘనపై కఠిన చర్యలు

బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కొందరు పోలీస్ సిబ్బంది విధి సమయంలో బాధ్యతలను విస్మరించి, పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తూ డ్యాన్స్ చేయడంతో పోలీస్ శాఖ క్రమశిక్షణకు, ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరించారు.ఈ ఘటనపై స్పందించిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐదుగురు సిబ్బందిని పోలీస్ కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ,మరో 09 మంది సిబ్బంది పై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సిబ్బందికి స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణతో పాటు బాధ్యతాయుతమైన విధి నిర్వహణ అత్యంత కీలకమని తెలిపారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం ఏమాత్రం సహించరాని విషయమని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ సిబ్బంది శాఖ గౌరవ ప్రతిష్టలను కాపాడేలా వృత్తిపరమైన నిబద్ధతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

నాలుగు సార్లు విజేతగా సోనియా... రాహుల్ చెప్పిన నిజం



న్యూఢిల్లీ,కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ రాసిన ఆత్మ కథలో చాలా విషయాలు చెప్పారు. అందులో తన వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న ఎన్నో కష్టాలను నష్టాలను కూడా చెప్పుకొచ్చారు. అయితే సోనియా ఈ కష్టాలు ఎదుర్కొనే సమయంలో ఆమె వయసు రీత్యా తక్కువగానే ఉన్నారు. ఆమెకు ఆ విధంగా గట్టి పరచుకుని ముందుకు సాగారు. అయితే సోనియా మలి దశలో ఉన్నపుడు మాత్రం ఆరోగ్య పరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. నిజంగా అదే అసలైన పోరాటం అని అంటున్నారు. ఆమె వయసు మళ్ళిన తరువాత ఎదుర్కొన్న అనారోగ్య సమస్యలు ఆ సమయంలో ఆమె చూపించిన నిబ్బరం ఇదే ఆమె ఆత్మ కథ నుంచి తీసుకోవాల్సిన అసలైన స్ఫూర్తి అని అంటున్న వారూ ఉన్నారు.

ఆ పోరాటం గొప్పది :

సోనియా గాంధీ జీవితంలో ఎదుర్కొన్న అత్యంత కీలక దశ కూడా ఇదే అని పుస్తకంలో రాసిన దాని ప్రకారం చూస్తే అర్ధం అవుతోంది. ఆమె అనారోగ్యంతో తీవ్ర స్థాయిలో పోరాడారు. ఆమె క్యాన్సర్ వంటి అతి భయంకరమైన వ్యాధితో పోరాడారు. ఎక్కడా ధైర్యం తగ్గలేదు, మనో నిబ్బరం చెదరలేదు, అంతే కాదు ఆమె ఏ రోజు డీలా పడలేదు. చివరికి అలా సాగించిన వీరోచిత పోరాటంలో సోనియా గాంధీ విజేత అయ్యారు. ఇటీవల విడుదలైన తన ఆత్మకథలో సోనియా గాంధీ యూపీఏ రెండో విడత పాలనా కాలంలో ఎదుర్కొన్న రెండు ప్రధాన క్యాన్సర్ చికిత్సల గురించి తొలిసారిగా రాశారు. వ్యక్తిగత గోప్యత కోసం మీడియా హడావుడికి దూరంగా ఉండటానికి ఆమె విదేశాల్లో చికిత్స చేయించుకున్నట్లు తెలిపారు. 2010లో రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ కావడంతో ఇటలీలోని మిలన్ సమీపంలో ఉన్న యూరోపియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీలో శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆ మరుసటి ఏడాది 2011లో సాధారణ వైద్య పరీక్షల్లో ప్యాంక్రియాస్ (క్లోమం) వద్ద కణితి ఉన్నట్లు గుర్తించారు. దీని కోసం నెదర్లాండ్స్‌లోని రోటర్‌డ్యామ్‌లో ఉన్న ఎరాస్మస్ యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌లో ఆమెకు ఆపరేషన్ జరిగింది.

రాహుల్ చెప్పిన విషయం :

ఇదిలా ఉంటే తన తల్లి సోనియా గాంధీ నాలుగు సార్లు క్యాన్సర్‌తో పోరాడి గెలిచారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వెల్లడించారు. న్యూఢిల్లీలో జరిగిన సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. తన తల్లి పుస్తకంలో కేవలం రెండు సార్లు మాత్రమే క్యాన్సర్ చికిత్స గురించి రాశారని కానీ వాస్తవానికి ఆమె నాలుగు సార్లు క్యాన్సర్‌ను జయించారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఆమె తన అనారోగ్య సమస్యలను ఎప్పుడూ తక్కువ చేసి చూపేవారని, ఏనాడూ భయపడలేదని వెనకడుగు వేయలేదని ఆయన ప్రశంసించారు. ఇన్ని కష్టాలు ఎదురైనా ఆమె ఎప్పుడూ భయపడటం వెనకడుగు వేయడం తాను చూడలేదని అన్నారు. ఇది కదా అసలైన మనో నిబ్బరం అని ఆయన అంటూ తన తండ్రి రాజీవ్ గాంధీ జీవించి ఉంటే అమ్మ ధైర్యాన్ని చూసి ఎంతగానో మెచ్చుకునే వారు అని రాహుల్ భావోద్వేగం చెందారు.

తల్లి,చెల్లి అనే తేడా లేదా.. జగన్ సైతాన్ సైన్యానికి పిచ్చరోగం..



అమరావతి,మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డిపై ఆయన సోదరి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. తన బిడ్డ వివాహ ఆహ్వాన పత్రిక అందజేయడానికి షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి వెళ్లడంపై వైఎస్ జగన్ రెడ్డికి చెందిన సాక్షి పత్రికలో వచ్చిన వార్తపై అభ్యంతరం వ్యక్తం చేసిన షర్మిల తనకు సంజాయిషీ చెప్పాలని డిమాండ్ చేశారు. తండ్రి వయసు ఉన్న వ్యక్తికి శుభలేఖ ఇస్తే చెట్టాపట్టాల్ అంటారా? సంబంధాలు అంటగడతారా? వావి వరసలు తెలిసినోడు చేసే పనేనా? అంటూ షర్మిల నిలదీశారు. సమాజం పట్ల విలువలు ఉన్నోడు రాసే రాతలేనా ? మనిషై పుడితే ఆడబిడ్డ మీద వేసేవి ఇలాంటి నిందలా? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏపీసీసీ చీఫ్ షర్మిలరెడ్డి భేటీపై సాక్షి పత్రికలో వచ్చిన కథనం రాజకీయంగా రచ్చకు దారితీసింది. 15వ తేదీన సీఎం చంద్రబాబును కలిసిన షర్మిల తన కుమార్తె వివాహానికి ఆహ్వానించారు. అయితే ఈ భేటీపై సాక్షిలో రాసిన కథనం షర్మిల రెడ్డి ఆగ్రహానికి కారణమైందని చెబుతున్నారు. చంద్రబాబుతో షర్మిల చెట్టపట్టాల్ వేసకుని తిరుగున్నారని, వారి మధ్య ఆత్మీయ సంబంధాలు ఉన్నాయని సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన షర్మిల తన ఎక్స్ ఖాతాలో సుదీర్ఘ పోస్టు పెట్టారు. సాక్షి ప్రచురించిన ఆర్టికల్ ను జత చేస్తూ సాక్షి పత్రిక, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతోందని ఆరోపించారు.సాక్షి కథనంపై అభ్యంతరం వ్యక్తం చేసిన షర్మిల మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనపై రాసిన కథనం 'మీ నీచ బుద్ధికి, దిగజారుడు సంస్కారానికి, తల్లి, చెల్లి అనే తేడాలేకుండా జంతువు చేష్టలకు పరాకాష్ట' అంటూ ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆయన సైతాన్ సైన్యానికి ఇంకా పచ్చ రోగం తగ్గలేదని మండిపడ్డారు. "అద్దంలో వారి మొహం ఇంకా వారికి కనపడటం లేదు. మహిళల మీద వక్రభాష్యం చెప్పడం మానలేదు. అక్రమ సంబంధాలు అంటగట్టే నీచ సంస్కృతిని మరవలేదు. వారి మానసిక స్థితి మెరుగుపడలేదు." అంటూ షర్మిల పోస్టు పెట్టారు.ఆత్మీయతతో పిలిచే పెళ్లి పిలుపులో కూడా రాజకీయ కోణం వెతకడం అంటే కోడిగుడ్డు మీద ఈకలు పీకడమేనని మండిపడ్డారు. ఎవరి మేప్పుకోసం దిగజారుతున్నారని ప్రశ్నించారు. కుమార్తె వివాహ వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తే రాజకీయ కోణమని, చెట్టపట్టాల్ అని, ఆత్మీయ సంబంధాలని తప్పుడు అర్థాలు వెతుకుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మీ ఆలోచనా విధానం ఎంత కలుషితమైందో, మీ మెదడు ఇంకా మోకాళ్లలో ఎందుకుందో, మీ స్థాయి ఎక్కడికి దిగజారిందో, మానవసంబంధాలు మరిచిపోయి రాక్షస తత్వాన్ని ఎందుకు ప్రదర్శిస్తున్నారో రాష్ట్ర ప్రజలకు మళ్లీమళ్లీ అర్థమవుతూనే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తమ తండ్రి రాజశేఖరరెడ్డి సైతం ఇంట్లో వివాహాలకు చంద్రబాబును ఆహ్వానించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన (రాజశేఖరరెడ్డి) కూడా చంద్రబాబుతో చెట్టపట్టాల్ వేసుకొని తిరిగినట్లా ? చంద్రబాబు ఆశీర్వచనాలు ఇస్తే వైఎస్ఆర్ తో సన్నిహిత సంబంధాలు పెట్టుకున్నట్లా? అంటూ ప్రశ్నలు సంధించారు.వైసీపీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డిని తాను ప్రశ్నిస్తున్నానని, అక్కచెల్లెమ్మల మీద అమితమైన ప్రేమ అని చెప్పే మీరు.. మీ పత్రిక సాక్షిలో ఇలాంటి చెట్టాపట్టాల్ వార్తను ఎలా సమర్థించుకుంటారు? ఒక ఆడబిడ్డ మీద నీలాపనిందలు వేయడమా మీ పత్రిక విధానమా? అంటూ ధ్వజమెత్తారు. తల్లి , చెల్లి అనే బేధం లేకుండా బురద రాతలు రాపించడమా మీ ఎజెండానా అని నిలదీశారు. ఇది మీరే దగ్గరుండి రాయించిన రోత రాతలా? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

జమిలితో బీజేపీ : తెలంగాణాను ఎగరేసుకుపోతారా ?



హైదరాబాద్,బీజేపీకి దక్షిణాదిన ఈ రోజున చూస్తే అయిదు రాష్ట్రాలలో ఎక్కడా రాజకీయంగా తగిన బలం కానీ అధికారం కానీ లేదు, ఏపీలో ఎన్డీయే కూటమిలో జూనియర్ పార్టనర్ గానే బీజేపీ ఉంది. కర్ణాటకలో 2023లో అధికారం పోయింది. తమిళనాడులో అన్నా డీఎంకే తో కలసి అధికారంలో వాటా పొందవచ్చు అని ఆశ పడ్డా ఈ ఏడాది మేలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రిజల్ట్ రివర్స్ అయింది. కేరళలో ఎంతో కొంత ఉనికి చాటుకోవాలని చూసినా పెద్దగా వర్కౌట్ కాలేదు, దాంతో బీజేపీ కొత్త ప్లాన్ తో ముందుకు వస్తోంది. అదే జమిలి ఎన్నికలు. 2029 లో జమిలి ఎన్నికలతో వెళ్ళాలని అనుకుంటోంది. ఈ దెబ్బతో ఏపీలో బలం పెంచుకుని తెలంగాణాలో అధికారం అందుకోవాలని పక్కా స్కెచ్ తో ముందుకు సాగుతోంది అంటున్నారు.

భారీ కసరత్తుతో :

ఎప్పటికీ తమకు సొంతం కాదనుకున్న పశ్చిమ బెంగాల్ నే బీజేపీ ఖాతాలో వేసుకున్నాక తెలంగాణా మీద కూడా ఆశలు పెరుగుతున్నాయని అంటున్నారు. చాలా నెలల నుంచే తెలంగాణలో అధికారం కోసం బీజేపీ రాజకీయంగా భారీ కసరత్తుని చేస్తోంది. తెలంగాణాను కొట్లాడి తెచ్చిన బీఆర్ఎస్ కి రెండు సార్లు జనాలు అధికారం ఇచ్చారు, కేంద్రంలో నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇచ్చినందుకు 2023 లో గౌరవించి పట్టం కట్టారు. ఇక ఈ బిల్లుకి మద్దతు ఇచ్చినందుకు బీజేపీకి కూడా ఒక చాన్స్ ప్రజలు ఇస్తారని ఆ పార్టీ నమ్ముతోంది. అందుకే 2028 ఎన్నికలను కాస్తా 2029 దాకా పొడిగించి జమిలి పెట్టి మరీ తెలంగాణలో అధికారాన్ని సొంతం చేసుకోవాలని చూస్తోంది అంటున్నారు.

మూడింట రెండు వంతులు :

ఇక బీజేపీకి మరోసారి ఆదుకొవాల్సింది దక్షిణాది రాష్ట్రాలే అని అంటున్నారు. బీజేపీకి కూడా ఆ విషయం స్పష్టంగా తెలుసు అంటున్నారు. 2024 నుంచే ఉత్తరాదిన బీజేపీ రాజకీయ క్షీణత మొదలైంది అని అంటున్నారు. రాజకీయంగా పీక్స్ కి చేరిన కమలం గ్రాఫ్ కాస్తా ఇపుడు తగ్గుముఖం పడుతోంది అంటున్నారు. దానికి కారణం యాంటీ ఇంకెంబెన్సీ. అందుకే కొత్త చోట్ల తన ఆకర్షణ మంత్రంతో బీజేపీ అధికారాలను అందుకుంటే కేంద్రంలో మరోసారి గద్దెనెక్కడానికి మార్గం సుగమం అవుతుంది అని లెక్క వేసుకుంటోంది. ఈ క్రమంలో ఎన్నడూ అధికారం రుచి చూడని తెలంగాణాలో పాగా వేయాలని గట్టిగానే తీర్మానించుకుంది అని అంటున్నారు. అదే విధంగా కర్ణాటకలో ఈసారి కాంగ్రెస్ ఓటమి చెంది తమకు అధికారం దక్కుతుందని ఆశలు బీజేపీకి ఉన్నాయి. ఏపీలో టీడీపీ జనసేనతో కలిసి తమ ఎంపీల బలాన్ని పెంచుకుంటే 2029 లో తమకు అధికార పీఠం కేంద్రంలో తప్పకుండా దక్కుతుందని బీజేపీ పెద్దలు భావిస్తున్నారు అని అంటున్నారు.

జమిలితో ఝలక్ :

ఇక కర్ణాటక కానీ తెలంగాణా కానీ జమిలికి దూరంగా ఉన్నాయి. 2023 మేలో కర్ణాటకలో ఎన్నికలు జరిగాయి. 2028లో అక్కడ ఎన్నికలు జరగాలి. అలా చూసుకుంటే ఏడాది పాటు శాసన సభని పొడిగించడమో రాష్ట్రపతి పాలన పెట్టడమో చేయాలి. అది అంత సులువుగా కుదిరే వ్యవహారం కాదు, దాంతో ఆరు నెలల పాటు అసెంబ్లీని పొడిగించి 2028 చివరిలో కర్ణాటక తెలంగాణాలకు ఎన్నికలు జరిపిస్తే మేలు అన్నది కూడా ప్రతిపాదన ఉంది. అపుడు 2029 మేలో జరగాల్సిన లోక్ సభ ఎన్నికలు జమిలిలో భాగంగా ఆరు నెలలు ముందుకు తోసుకుని వస్తాయని అంటున్నారు. ఇక ఏపీలో కూడా ఆరు నెలల ముందే ఎన్నికలు జరిపి జమిలి చట్రంలోకి తీసుకుని వస్తే కనుక ఈ మూడు రాష్ట్రాలలో బీజేపీ ఘన విజయాలు నమోదు అవుతాయని అంచనా వేస్తున్నారు. అయితే ఈ విధంగా జమిలి ఎన్నికలు పెడితే మాత్రం రెండు కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఝలక్ తగిలినట్లే అంటున్నారు.

జాతీయ అంశాలే ముందుకు :

జమిలి ఎన్నికలు అంటే ప్రాంతీయ అంశాలు పక్కకు పోయి జాతీయ అంశాలే ముందుకు వస్తాయి. అలా మోడీ ఇమేజ్ తో తెలంగాణాలో బీజేపీ పాగా వేయాలని చూస్తోంది అంటున్నారు. ఇది కచ్చితంగా రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ కి ఇబ్బందికరంగా మారుతుందని అంటున్నారు.

పోలీసు అధికారుల పదోన్నతులకు లైన్ క్లియర్!

హైదరాబాద్, పోలీసు శాఖలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అధికారుల పదోన్నతుల వ్యవహారం ముందుకు కదిలే సూచనలు కనిపిస్తున్నాయి. సీనియారిటీ, రిజర్వేషన్ ఆఫ్ రోస్టర్ (ఆర్ఓఆర్), ఖాళీలు, అర్హతలకు సంబంధించి అధికారుల మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలను తొలగించేందుకు డీజీపీ సీవీ ఆనంద్ చొరవ చూపారు. పరస్పర చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించి, పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేసే దిశగా అడుగులు వేశారు.ఈ క్రమంలో మంగళవారం డీజీపీ కార్యాలయంలో 1991, 1995, 1996 బ్యాచ్‌లకు చెందిన సివిల్ ఎస్సైలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వరంగల్, హైదరాబాద్ రేంజ్‌లతో పాటు హైదరాబాద్ నగరానికి చెందిన అధికారులు ఇందులో పాల్గొన్నారు. పదోన్నతుల విషయంలో నెలకొన్న సందేహాలు, అభ్యంతరాలపై చర్చించి ఒక అంగీకారానికి వచ్చారు.

తొలి విడతలో 54 మందికి అవకాశం

డీఎస్పీలకు అదనపు ఎస్పీలుగా పదోన్నతులు కల్పించేందుకు మొదటి విడతలో 54 ఖాళీలు ఉన్నట్లు సమావేశంలో వెల్లడించారు. రెండో విడతలో 2027 ఆగస్టు నాటికి మరో 34 పోస్టులు అందుబాటులోకి రానున్నాయి. ఈ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని 1991, 1995, 1996 బ్యాచ్‌లకు సంబంధించిన ప్రమోషన్ ప్యానళ్లను అధికారులు రూపొందించారు.గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 74 ప్రకారం పదోన్నతులు చేపట్టాల్సి ఉంది. అయితే సీనియారిటీ లెక్కింపుపై కొందరు అధికారులు అభ్యంతరాలు తెలపడంతో ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో సంబంధిత కమిటీ నివేదిక, ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనలను మరోసారి పరిశీలించారు.

నాన్ క్యాడర్ ఎస్పీ పోస్టుల భర్తీ

ప్రస్తుతం కోర్టు కేసులు లేదా ఇతర న్యాయపరమైన వివాదాలు లేని 12 నాన్ క్యాడర్ ఎస్పీ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టనున్నారు. వీటికి అదనంగా ప్యానల్ ఇయర్‌లో మరో 10 నాన్ క్యాడర్ ఎస్పీ పోస్టులు అందుబాటులోకి రానున్నట్లు అధికారులు తెలిపారు. ఖాళీల వివరాలు, రోస్టర్ పాయింట్లు, పదోన్నతులకు అర్హులైన అధికారుల సమాచారాన్ని డీజీపీ కార్యాలయ అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అధికారుల సర్వీసు కాలం, సీనియారిటీ, రోస్టర్ నిబంధనలను పరిగణనలోకి తీసుకుని రెండు విడతలకు సంబంధించిన జాబితాలను సిద్ధం చేశారు. వాటిపై తమ అభిప్రాయాలను



తెలియజేసిన అధికారులు, ప్రతిపాదనల ప్రకారం ముందుకు వెళ్లేందుకు అంగీకరించారు.

సీఎం దృష్టికి పదోన్నతుల ప్రతిపాదనలు

సమావేశంలో కుదిరిన ఏకాభిప్రాయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, పదోన్నతుల ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా కృషి చేస్తానని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. సీనియారిటీ వివాదాలు, కోర్టు కేసులు సుదీర్ఘకాలం కొనసాగితే చివరికి అధికారులందరికీ నష్టం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పదవీ విరమణకు దగ్గరలో ఉన్నవారు ప్రమోషన్ అవకాశాలను కోల్పోయే పరిస్థితి రావచ్చని పేర్కొన్నారు.అర్హత కలిగిన ప్రతి అధికారికి న్యాయం చేయడంతో పాటు, ఎవరికీ అన్యాయం జరగకుండా నిబంధనల మేరకే పదోన్నతులు కల్పించడం శాఖ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా పోలీసు శాఖకు సేవలందించిన అధికారులు రిటైర్మెంట్‌కు ముందే పదోన్నతి పొందితే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.డీజీపీ చొరవతో అధికారుల మధ్య సానుకూల వాతావరణం ఏర్పడటంతో, ఇంతకాలం నిలిచిపోయిన పదోన్నతుల ప్రక్రియ త్వరలోనే ముందుకు సాగుతుందన్న ఆశలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమావేశంలో మహిళా భద్రతా విభాగం డీజీ సౌమ్య మిశ్రా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, అదనపు డీజీలు ఆకున్ సబర్వాల్, విజయ్‌కుమార్, ఐజీలు షానవాజ్ ఖాసీం, కార్తికేయ, జాయింట్ డైరెక్టర్ జోయల్ డేవిస్, జాయింట్ పోలీస్ కమిషనర్ చందనా దీప్తి, డీఐజీలు నారాయణ నాయక్, ఎల్.ఎస్. చౌహాన్‌తో పాటు పలువురు సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & owned by KOTAGIRI CHANDRA SHEKAR, Published From, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001, Printed at KOTAGIRI GRAPHICS & KOTAGIRI OFFSET PRINTER, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001. Editor: KOTAGIRI CHANDRA SHEKAR, RNINo. TELTEL/2022/86880, Cell:9440164140